


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




10

**చదువు పూర్తవగానే ఉద్యోగాలు: మంత్రి సవిత**

# చదువే.. శాశ్వత ఆస్తి

**తల్లిదండ్రులు-టీచర్లు కలిస్తేనే విద్యార్థుల విజయం.. మెగా పీటీఎంతో విద్యా వ్యవస్థలో కొత్త అధ్యాయం**

- ప్రభుత్వ బడులపై పెరుగుతున్న నమ్మకం
- సంక్షేమం విషయంలో రాజీ ప్రసక్తే లేదు
- గిరిజనులకు అండగా ఉంటాం... ఆందోళన వద్దు
- రంపచోడవరం మెగా పీటీఎంలో సీఎం చంద్రబాబు




రంపచోడవరం ప్రభుత్వ హైస్కూలులో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

*పోలవరం జిల్లా రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ సమావేశం నాకు కొత్త అనుభూతిని మిగిల్చింది. విద్యార్థులతో చర్చ సందర్భంగా వారి ఆలోచనలు, లక్ష్యాలు నాకు ఎంతో సంతోషాన్నిచ్చాయి. బాగా చదువుకోవాలి... మంచి స్థానానికి వెళ్లాలనే వారి పట్టుదల ప్రభుత్వంపై బాధ్యత మరింత పెంచింది. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకం లబ్దిదారులైన పలువురు మహిళలతో మాట్లాడాను. తల్లికివందనం ద్వారా అందుతున్న చేయూతపై వారు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. పిల్లలను బాగా చదివించాలని... పిల్లల చదువులపై ప్రభుత్వం పెడుతున్న ఖర్చు కేవలం పథకం కాదని.. అది వారి భవిష్యత్ కోసం ప్రభుత్వం చూపుతున్న సంకల్పమని వారికి వివరించాను.*

**నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి**

రంపచోడవరం ప్రభుత్వ హైస్కూలులో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి విద్యా మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల్లో భవనాలులేని ప్రభుత్వ స్కూళ్లకు వచ్చే ఏడాదిలోగా సొంత భవనాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఏడాది 1.10లక్షల మంది విద్యార్థులు ప్రైవేటునుంచి ప్రభుత్వ పాఠశాలలకు మారడంతో చరిత్రలో తొలిసారి నో అడ్మిషన్ బోర్డులు కనిపిస్తున్నాయన్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో రికార్డు ర్యాంకులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫొటోలతో చరిత్రలో తొలిసారి యాడ్స్ ఇచ్చామన్నారు. అల్లూరి సీతారామరాజు వీరత్వం నిండిన రంపచోడవరం గడ్డపై నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గౌరవించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మహిళలను కించపరుస్తూ మాట్లాడేవారిని సహించేది లేదని హెచ్చరిస్తూ, తల్లికి వందనం పథకం కింద 67.47 లక్షల మందికి రూ.10,120 కోట్లు అందించామని తెలిపారు. విద్యాసంస్థల్లో పూర్తిగా పాలిటిక్స్‌కు తావు లేకుండా చూస్తున్నామని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. (పూర్తి కథనం 5వ పేజీలో)

## పితృదేవోభవ..




## ఆన్సర్ నేను చెప్తా..



## అభిమానధన్యుడు..



## చిర్నవ్వుల వరమిస్తావా..



## మనసంతా నువ్వే..



అధికారం ఉందన్న అహం లేదు. వేదికెక్కినా.. వినయం వీడలేదు. తండ్రి కాళ్లకు నమస్కరించిన క్షణంలో మంత్రినని అనిపించలేదు, కొడుకే కనిపించాడు. అన్నం తింటున్న చిన్నారిని ముద్దాడినప్పుడు -అన్న మనసే చూపించాడు. అభిమానంతో చుట్టుముట్టిన మహిళల ముందు వినమ్రంగా తలవంచాడు. తరగతి గదిలో మళ్లీ పసివాడైపోయి, తండ్రి వేసిన ప్రశ్నకు తానే జవాబు చెప్తానంటూ పిల్లలతో పోటీ పడ్డాడు. ఇది కదా యూత్ ఐకాన్ అంటే..! అధికారంతో కాదు, ఆత్మీయతతో మనుషుల్ని గెలవడమంటే! గిరిజన ప్రాంతం రంపచోడవరంలో శుక్రవారం నిర్వహించిన పీటీఎంలో మంత్రి లోకేష్ ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

## లీకు వీరులకు సూపర్ చెక్

- కఠిన చట్టానికి కేంద్ర కేబినెట్ ఆమోదం
- పదేళ్ల జైలు..
- రూ. 10 కోట్ల జరిమానా
- బిల్లుకు కేబినెట్ ఆమోదం



*పేపర్ లీకువీరులను కఠినంగా శిక్షించేందుకు కేంద్రం సన్నద్ధమైంది. అందుకు.. 2024నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టాన్ని సవరించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించినట్టు సమాచారం. ప్రశ్నపత్రాల లీక్‌ల ఘటనలో దోషులకు పదేళ్ల జైలు, రూ.10 కోట్ల వరకూ జరిమానా విధించేలా ముసాయిదా బిల్లు రూపొందించినట్టు సమాచారం. క్యాబినెట్ ఆమోదించిన బిల్లుపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.*

VII



13

## 'భోగాపురాని'కి 20 పీఎం ఈ-బస్సులు



7

**అతిపెద్ద ధింసాతో ప్రధానిని స్వాగతిద్దాం..**

*ఉత్తరాంధ్రకే తలమానికమైన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆగస్టు 1న జాతికి అంకితం చేసేందుకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్*

చైతన్యరథం




# చదువే పిల్లలకు శాశ్వత ఆస్తి

- తల్లిదండ్రులు-టీచర్లు కలిస్తేనే విద్యార్థుల విజయం
- మెగా పీటీఎంతో విద్యా వ్యవస్థలో కొత్త అధ్యాయం
- ప్రభుత్వ బడులపై పెరుగుతున్న నమ్మకం
- సంక్షేమం విషయంలో రాజీ ప్రసక్తే లేదు
- గిరిజనులకు అండగా ఉంటాం... ఆందోళన వద్దు
- రంపచోడవరం మెగా పీటీఎంలో సీఎం చంద్రబాబు

రంపచోడవరం (చైతన్య రథం): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న ఆయన.. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఇప్పటికే గణనీయమైన మార్పులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రయివేట్ స్కూళ్లకు వెళ్లే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలల నుంచి లక్షా పది వేలమంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరడం ప్రభుత్వ విద్యపై పెరిగిన విశ్వాసానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల మార్కులు తగ్గితే అది విద్యాశాఖ పనితీరుపైనే ప్రతిబింబిస్తుందని, అందుకే మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు మట్టిలో మాణిక్యాలని, సరైన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. విద్యే పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వగలిగే గొప్ప ఆస్తి అని, ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు రాణించడానికి విద్యే కారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధి బాధ్యతను తల్లి, తండ్రి ఇద్దరూ సమానంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. పేరెంట్-టీచర్ మీటింగ్‌లకు తల్లులతోపాటు తండ్రులు కూడా తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించేది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులేనని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా మెగా పీటీఎంలను నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఉపాధ్యాయులు మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా బోధనా విధానాలను మార్చుకోవాలని, కొత్త పద్ధతులను అవలంభించాలని సూచించారు. టీచర్లకు ప్రభుత్వం సముచిత గౌరవం ఇస్తోందని, బదిలీలను పారదర్శక కౌన్సెలింగ్ ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు.






### విద్యతోపాటు ఆరోగ్యం, ఉపాధిపైనా ప్రత్యేక దృష్టి

రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. తల్లికి వందనం పథకం నిధులు ఇప్పటికే తల్లుల ఖాతాల్లో జమయ్యాయని చెబుతూ.. జమ అయ్యాయా లేదా అంటూ సభలోనే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2.0 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, సోలార్ విద్యుత్‌వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. అలాగే ప్రజారోగ్యంపై దృష్టి సారించామని... ఆగస్టునుంచి సంజీవని హెల్త్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లమేర అప్పులు చేసిందని తెలిపారు. పైగా 14 శాతం మేర వడ్డీలకు కొన్ని అప్పులను తెచ్చిందని ముఖ్యమంత్రి ప్రజలకు వివరించారు. ఆ అప్పులను నెమ్మదిగా తీర్చేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని.. అలాగే వడ్డీలు తగ్గించేలా కసరత్తు చేస్తూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఒకవైపు ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే మరోవైపు సంక్షేమం, అభివృద్ధిని సమతూకంగా కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ అందిస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలను విస్తరిస్తామని వెల్లడించారు. హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలను 10 శాతం పెంచామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని, గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని గుర్తుచేశారు. తన పాలనలో 16 ఏళ్లలో 14సార్లు డీఎస్సీ నిర్వహించానన్నారు. ఈ ఏజెన్సీ ఏరియాలో ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో రిక్రూటైన ఉపాధ్యాయులే ఉన్నారని దానికి ఇదే నిదర్శనమన్నారు. ప్రధాని మోదీ, తాను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పామని.. దానికి అనుగుణంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తాము కూటమిగా రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని... మెగా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు రిక్రూట్ చేస్తే... దానిపై బురద జల్లుతున్నారని సీఎం విమర్శించారు. రిక్రూటైన టీచర్ల మనోభావాలను దెబ్బతీసేలా కొందరు వ్యవహరిస్తున్నారని ఇలాంటి వారిని కట్టడి చేయాలని పేర్కొన్నారు. రాజకీయ నేతలు, అధికారులు తేడాగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. రంపచోడవరం నియోజకవర్గంలో గతంలో కొందరు దుర్మార్గాలు చేశారని... దళిత డ్రైవరును చంపి డోర్ డెలివరి చేసిన నేతలు ఇక్కడ రాజకీయం చేశారని గుర్తు చేశారు. తల్లిని, చెల్లిని గౌరవించని వాళ్లు సమాజానికి ఏం చెబుతారు..? ఏం మేలు చేస్తారని.. ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండకూడదని సీఎం అన్నారు. మంచిని ప్రోత్సహించాలి... చెడును తప్పు పట్టాలని అప్పుడే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలుపై ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నామని... ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ.. వారు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తున్నామని చెప్పారు. 94 శాతం స్ట్రైక్ రేటుతో గడచిన ఎన్నికల్లో గెలిపించారని... వచ్చే ఎన్నికల్లో అంతకుమించిన గెలుపును సాధిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

### డ్రగ్స్‌కు చెక్... గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మాదకద్రవ్యాలవల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టి ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ కల్పించామని గుర్తు చేశారు. పిల్లలకు చక్కటి విద్యను అందిస్తామని... ఉద్యోగాలకు ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా పెద్దపెద్ద పరిశ్రమలను తెస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖకు గూగుల్ సంస్థ వచ్చిందని... భోగాపురం ఎయిర్ పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆగస్టు 1న ప్రధాని మోదీ భోగాపురం ఎయిర్ పోర్టును ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. విద్యార్థులు కష్టపడకుండా ఇష్టపడి చదవాలని... ప్రయోజకులకు పెద్ద పెద్ద పరిశ్రమల్లో ఉద్యోగాలు వచ్చేలా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. పోలవరాన్ని నెంబర్-1 జిల్లాగా తయారు చేస్తామని... 2000లో జీవో నెంబర్-3 తెచ్చి.. స్థానిక గిరిజనులకే ఉద్యోగాలిచ్చేలా అండగా నిలబడ్డామని గుర్తు చేశారు. కానీ 2020లో సుప్రీం కోర్టు ఆ జీవోను రద్దు చేసిందని... దీనిపై ఇప్పుడు చర్చిస్తున్నామని గిరిజనులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.




# మీ సంకల్పం నెరవేరుతుంది

## విద్యార్థుల కలలకు సీఎం చంద్రబాబు, లోకేష్ ఆశీర్వాదం




రంపచోడవరం (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఎదుట తమ ఆకాంక్షలు, ఆశయాలను ప్రకటించుకున్న పిల్లలను ప్రశంసించి ప్రోత్సహించారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రికి విద్యార్థులు తమ లక్ష్యాలు, ఆశయాలను వెల్లడించారు. ఉన్నత ఆశయాలను ప్రకటించిన పిల్లలను చూసి మురిసిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలుపుతూ.. సంకల్పం నెరవేరుతుందని ఆశీర్వదించారు. తాను భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిగా మారి ముఖ్యమంత్రికి రిపోర్ట్ చేస్తానని చెప్పిన విద్యార్థి సాత్విక్‌ను సీఎం ప్రత్యేకంగా అభినందిస్తూ, అతని సంకల్పం తప్పకుండా నెరవేరుతుందని ఆకాంక్షించారు. "డేర్ టు డ్రీమ్... స్ట్రైవ్ టు అచీవ్" అనేది తాను ఎప్పుడూ చెప్పే సందేశమని పేర్కొన్న సీఎం... పిల్లలను ప్రోత్సహించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యతని అన్నారు. విద్యార్థుల ఆలోచనలు, అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేలా వారితో నిరంతరం సంభాషించాలని సూచించారు. పోలవరం ప్రాంతం నుంచి ప్రపంచానికి సేవలందించే స్థాయికి విద్యార్థులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల విద్యాశాఖ రూపొందించిన "డ్రగ్స్ వద్దు బ్రో" హ్యాండ్‌బుక్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం "బడి కోసం డోనర్" వెబ్ పోర్టల్‌ను ప్రారంభించారు. పోర్టల్ ప్రారంభమైన వెంటనే మీ సేవ ఆపరేటర్ చిట్టిబోయిన ఉదయ్‌కుమార్ రంపచోడవరం హైస్కూల్‌కు రూ.లక్ష విరాళం ప్రకటించారు. నెల్లూరు జిల్లా జెడ్పీ హైస్కూల్‌కు పారిశ్రామికవేత్త పూర్ణచంద్రరావు రూ.4 కోట్ల విరాళాన్ని ప్రకటించారు. వీరిద్దరిని సీఎం చంద్రబాబు అభినందించారు. అలాగే సభా వేదిక మీదనుంచి పోలవరం జిల్లాలో వివిధ శాఖల పనితీరును ముఖ్యమంత్రి వివరించారు. పనితీరు బాగా కనబరిచిన అధికారులను అభినందించిన ముఖ్యమంత్రి... సభికులతోనూ చప్పట్లు కొట్టించారు.

### పేరెంట్స్, టీచర్లతో ముఖాముఖి

మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సందర్భంగా రంపచోడవరం ప్రభుత్వ హైస్కూలు, జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులు, మార్కులు, హాజరు, ఆరోగ్య వివరాలను స్వయంగా పరిశీలించి తల్లిదండ్రులకు వివరించారు. ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల రిపోర్టు కార్డులను వారి ఇళ్లకే పంపేలా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. మరో తరగతి గదిలో స్మార్ట్ బోర్డు ద్వారా బోధనా విధానాన్ని పరిశీలించిన సీఎం.. కొద్దిసేపు ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించి వారిని ఉత్సాహపరిచారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు నాటిన మొక్కలను పరిశీలించిన సీఎం.. గ్రీన్ పాస్‌పోర్టు, క్యూఆర్ కోడ్ ఆధారంగా మొక్కల వివరాలు తెలుసుకునే విధానాన్ని అభినందిస్తూ రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మెగా పీటీఎం ఫొటోఫ్రేమ్ వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఫొటో దిగారు.

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సీఎం

మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యత, రుచి ఎలా ఉందని విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం మరింత మెరుగ్గా అందించాలని సీఎం సూచించారు. విటమిన్ లోపాలు రాకుండా పోషకాహారం అందిస్తున్నామని, కంటి పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని మంత్రి లోకేష్ వివరించారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజనంతో పాటు చిక్కి, ఉదయం రాగిమాల్ట్ అందిస్తున్నామని చెప్పగా, ఇంటికి వెళ్లే ముందు కూడా చిక్కిలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అనంతరం విద్యార్థుల కోరిక మేరకు వారితో కలిసి ప్రత్యేకంగా ఫొటోలు దిగుతూ ఆప్యాయంగా ముచ్చటించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యా శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# ఏడాదిలో గిరిజన ప్రాంత స్కూళ్లకు సొంత భవనాలు

- ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలలకు 1.10లక్షల మంది విద్యార్థులు
- ప్రభుత్వ స్కూళ్ల ఎదుట నో అడ్మిషన్ బోర్డులు...రెండేళ్ల కష్టం ఫలించింది
- చరిత్రలో తొలిసారి ప్రభుత్వ టెన్త్ ర్యాంకర్లతో యాడ్స్ ఇచ్చాం
- రంపచోడవరం మెగా పేరెంట్-టీచర్ మీట్‌లో విద్యా మంత్రి లోకేష్







రంపచోడవరం (చైతన్య రథం): వచ్చే ఏడాదిలోగా గిరిజన ప్రాంతాల్లో భవనాలు లేని ప్రభుత్వ స్కూళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేస్తాం. పాడైన బిల్డింగులను బాగు చేస్తామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. రంపచోడవరం ప్రభుత్వ హైస్కూలులో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "మనందరి రెండేళ్ల కృషి ఫలించింది. సుమారు 1.10లక్షల మంది విద్యార్థులు ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ స్కూళ్లలో చేరారు. దీనికి కారణం ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులే. పిల్లల మంచిమార్కులే మనకు పబ్లిసిటీ. ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల ముందు నో అడ్మిషన్ బోర్డులు చూస్తున్నాం. నేను నా నియోజకవర్గం మంగళగిరిలో పర్యటిస్తున్నప్పుడు ఒక తల్లి నా దగ్గరకి వచ్చింది. అన్నా నా బిడ్డకి స్కూల్‌లో సీట్ కావాలి అని అడిగింది. ఆ సీట్ ప్రభుత్వ పాఠశాలలో కావాలని అడిగింది. నేను ఒక్క నిమిషం షాక్ అయ్యా. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో నిడమర్రు స్కూలును పైలెట్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేశాను. అది సక్సెస్ అయితే నియోజకవర్గానికి ఒక స్కూల్ కట్టాలి అనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం డిమాండ్ పెరిగింది. ఉపాధ్యాయుల కఠోర(శ్రమతో ప్రభుత్వ స్కూళ్లకు పూర్వవైభవం వస్తోంది" అని పేర్కొన్నారు.

### తల్లిదండ్రుల కలల సాకార వేదిక.. మెగా పీటీఎం

"మన ఇంట్లో కొడుకైనా.. కూతురికైనా.. మొదటిసారి పాఠశాలకు వెళ్లే రోజు ప్రతి తల్లిదండ్రి కళ్లలో ఆనందం నింపుతుంది. అదే సమయంలో ఒక చిన్న ఆందోళన కూడా ఉంటుంది. నా బిడ్డ బాగా చదువుకోవాలి. గొప్పగా ఎదగాలి. జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలనే ఆశ. ఆ ఆశను నమ్మకంగా... ఆ కలను నిజంగా మార్చే వేదికే మన మెగా పీటీఎం. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది తల్లిదండ్రులు పాఠశాలలకు రావడం చూస్తుంటే... ఇది ఒక ప్రభుత్వ కార్యక్రమంలా అనిపించడం లేదు. ఒక కుటుంబ వేడుకలా ఉంది. నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు ముఖ్యమంత్రికి ఒక హామీ ఇచ్చాను. ప్రభుత్వ పాఠశాలలకు మళ్లీ పూర్వవైభవం తెస్తానని. ఈరోజు ఆ హామీని నిలబెట్టుకునే ప్రయాణంలో మొదటి అడుగుపడింది. ఈ ప్రయాణంలో నాతోపాటు నడిచిన ప్రతి ఉపాధ్యాయుడికి... ప్రతి తల్లిదండ్రికి... ప్రతి విద్యార్థికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### త్యాగధనులు పుట్టిన నేల రంపచోడవరం

"రంపచోడవరం వచ్చిన తరువాత కొత్త ఉత్సాహం వచ్చింది. ఈ నేలలో వీరత్వముంది. త్యాగముంది. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు నడిచిన గొప్ప నేల రంపచోడవరం. గిరిజనుల ఆత్మగౌరవ పోరాటానికి సాక్ష్యం ఈ గడ్డ. రంపచోడవరం అడవుల్లో అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య జ్యోతిని రగిలించారు. ఆ జ్యోతి దేశ భక్తిగా మారింది. ఇక్కడికి వచ్చినప్పుడు పచ్చని అడవితల్లి స్వాగతం పలికింది. గిరిజనుల ఆత్మీయత మరిచిపోలేను. మెగా పీటీఎం మొదలు పెట్టినప్పుడు నుంచి ఒక్కో ప్రాంతంలో జరుపుకుంటున్నాం. ఈ మెగా పీటీఎం గిరిజన ప్రాంతమైన రంపచోడవరంలో జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను" అని లోకేష్ ఉద్వేగభరితంగా ప్రకటించారు.

### కనిపించే దేవుళ్లు టీచర్లు, తల్లిదండ్రులు

"మనం దేవుడిని చూడకపోయినా ఉన్నాడని నమ్ముతాం. ఎందుకంటే ప్రేమ ఉన్న చోట దేవుడుంటాడు. సేవ ఉన్నచోట దేవుడుంటాడు. త్యాగం ఉన్న చోట దేవుడుంటాడు. మన లైఫ్‌లో అలాంటి దేవుళ్ళు ఇద్దరే. మన మొదటి దేవుళ్లు తల్లిదండ్రులు, మన జీవితానికి దారి చూపించే దేవుళ్లు ఉపాధ్యాయులు. అందుకే ప్రతి మెగా పీటీఎంలో మనం ఒక అందమైన సంప్రదాయాన్ని ప్రారంభించాం. 'తల్లికి వందనం'... ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు, మనకు జన్మనిచ్చిన తల్లికి, మన భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞత చెప్పడం. పిల్లలూ... ఇప్పుడు మీ అందరినీ ఒక చిన్న కోరిక కోరుతున్నాను. మీ తల్లి పాదాలకు నమస్కారం చేయండి. అమ్మకు నమస్కారం చేయడమంటే... దేవుడికి నమస్కారం చేసినట్టే. అలాగే మీ ఉపాధ్యాయులను, మీ తల్లిదండ్రులను, మీ పెద్దలను ఎప్పుడూ గౌరవించండి. ఆ గౌరవమే మీ జీవితంలో గొప్ప విజయాలకు పునాది అవుతుంది. తల్లి ఆశీస్సులుంటే విజయానికి అడ్డు ఉండదు. గురువు ఆశీస్సులుంటే భవిష్యత్తు బాగుంటుంది" అని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

### టీచర్‌వల్లే అబ్దుల్ కలాం ఉన్నతస్థానానికి..

"డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం చిన్నప్పుడు ఒక సాధారణ కుటుంబంలో పెరిగారు. తన జీవితంలో ఇద్దరు వ్యక్తులు నాకు గొప్ప బలం ఇచ్చారు. నా తల్లి... నా గురువు అని అబ్దుల్ కలాం చెప్పారు. తల్లి మంచి విలువలు నేర్పింది. గురువు పెద్ద కలలు కనడం నేర్పారు. ఒకరోజు ఆయన టీచర్ సుబ్రహ్మణ్య అయ్యర్ పక్షులు ఎలా ఎగురుతాయో పుస్తకంలో చెప్పి ఆపలేదు. పిల్లలందరినీ సముద్ర తీరానికి తీసుకెళ్లి ప్రత్యక్షంగా చూపించారు. ఆ రోజు కలాం మనసులో విమానాలపై ఆసక్తి పుట్టింది. అదే ఆసక్తి ఆయనను ఏరోస్పేస్ ఇంజనీర్‌గా... క్షిపణి శాస్త్రవేత్తగా... చివరకు భారత రాష్ట్రపతిగా తీర్చిదిద్దింది. ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక పాఠాన్ని మాత్రమే చెప్పడు. జీవితానికి దిశ చూపిస్తాడు. ఆ ఇద్దరూ లేకపోతే అబ్దుల్ కలాం రాష్ట్రపతి కాలేకపోయేవారు. ప్రతి గొప్ప వ్యక్తి వెనుక ఒక గొప్ప తల్లి... ఒక గొప్ప గురువు ఉంటారు" అన్నారు.

### నా భవిష్యత్తు మీ చేతుల్లోనే..!

"నేను విద్యా శాఖ మంత్రి అయిన రెండేళ్ల తరువాత మీరంతా నాకు ఒక కిక్ మూమెంట్ ఇచ్చారు. నేను మొదటి పీటీఎం రోజు చెప్పాను టెన్త్, ఇంటర్ రిజల్ట్స్ వచ్చినప్పుడు 111, 222, 333, ర్యాంక్స్ అన్నీ మావేనని ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు యాడ్స్ ఇస్తాయి. అలాంటి రిజల్ట్స్ మేము సాధిస్తాం, అటువంటి యాడ్ ఇస్తాం అని. నా కోరిక మీరు తీర్చారు.

ఈ ఏడాది వచ్చిన టెన్త్ అండ్ ఇంటర్ రిజల్ట్స్‌లో మన పిల్లలు రికార్డులు బద్దలు కొట్టారు. ఇచ్చిన మాట ప్రకారం చరిత్రలో మొదటిసారి టెన్త్ అండ్ ఇంటర్‌లో ర్యాంక్స్ సాధించిన పిల్లల ఫొటోలతో యాడ్స్ ఇచ్చాం. అందులో ముఖ్యమంత్రి ఫోటో లేదు, నా ఫోటో లేదు. ఇది నా విజయం కాదు. ఇది ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు విజయం. మన పిల్లల ఫోటోలను పేపర్‌లో, టీవీలో చూసినప్పుడు నాకు నిజంగా కిక్ వచ్చింది. మీరు బాగా చదివి మంచి మార్కులు సాధిస్తేనే నాకు సీఎం మంచి మార్కులు వేస్తారు. మీరు పరీక్ష తప్పితే సీఎం నాకు మైనస్ మార్కులు వేస్తారు. మీ మార్కులే... నా ప్రోగ్రెస్ రిపోర్ట్. నా ప్రోగ్రెస్ రిపోర్ట్ మాత్రం మీ చేతిలో ఉంటుంది. నా భవిష్యత్తు మీ చేతిలో ఉంది" అని మంత్రి లోకేష్ విద్యార్థులకు ఉద్బోధించారు.



## మహిళలను అవమానిస్తే సహించను

# విద్యాసంస్థల్లో నో పాలిటిక్స్

### రాష్ట్ర భవిష్యత్తు కోసం కలసికట్టుగా ముందుకు సాగుదాం - మెగా పేరెంట్-టీచర్ మీట్‌లో మంత్రి నారా లోకేష్ పిలుపు

రంపచోడవరం (చైతన్య రథం): "విలువలతో కూడిన విద్య అవసరం. అందుకే మనం చాగంటి కోటేశ్వరరావుని అడ్వైజర్‌గా నియమించుకున్నాం. ఆయన చెప్పిన ఒక మాట నాకు బలంగా గుర్తుండిపోయింది. తల్లికి చెప్పలేని పని ఏదీ చెయ్యొద్దు అన్నారు. వినడానికి చాలా సింపుల్‌గా ఉంటుంది. కానీ అర్థం చేసుకుంటే అందులో చాలా పవర్‌ఫుల్ మెసేజ్ ఉంది. ఆయన రాసిన విలువల పుస్తకాలు మనం విద్యార్థులకు అందిస్తున్నాం. ఈ సందర్భంగా మీకు ఒక ముఖ్యమైన విషయం చెబుతాను. మహిళలను గౌరవించడం మన ఇంటినుండి మొదలవ్వాలి. ఇప్పటికీ కొంతమంది మహిళల్ని కించపరుస్తూ మాట్లాడతారు. అమ్మాయిలా ఏడవొద్దు, చీర కట్టుకున్నావా, గాజులు వేసుకున్నావా అని మహిళల్ని అవమానపరుస్తూ మాట్లాడతారు. అలాంటి మాటలు ఎవరు మాట్లాడినా వద్దని గట్టిగా చెప్పండి. మహిళల జోలికొస్తే లోకేష్ అన్న తోలు తీస్తాడని వార్నింగ్ ఇవ్వండి" అని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ విద్యార్థిలోకానికి పిలుపునిచ్చారు. రంపచోడవరం ప్రభుత్వ హైస్కూలులో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "ఏ బిడ్డా చదువుకి దూరం కాకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం. అందుకే ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం ఇస్తున్నాం. 2025లో 67.27 లక్షల మందికి 10,090 కోట్లు ఇచ్చాం. 2026లో 67.47 లక్షలమందికి 10,120 కోట్లు ఇచ్చాం. ఇంట్లో ఇద్దరు పిల్లలుంటే ఒకరు చదువుకోవాలి, ఇంకొకరు పనికి వెళ్ళాలనేది గత ప్రభుత్వ విధానం. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నారు. వెంటనే




మేలుకోండి, లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి అని స్వామి వివేకానంద చెప్పిన మాటలను త్రికరణశుద్ధితో పాటిస్తూ ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ "లీప" కోసం కృషి చేస్తున్నాం. వన్ క్లాస్ వన్ టీచర్ మన బలం. సుమారుగా 10 వేల స్కూల్స్‌లో వన్ క్లాస్ వన్ టీచర్ విధానం అమలు చేస్తున్నాం" అన్నారు.

#### విద్యాసంస్థల్లో నో పాలిటిక్స్

"స్కూల్ అండ్ కాలేజీల్లో నో పాలిటిక్స్. పుస్తకాల దగ్గర నుండి స్కూల్స్ వరకూ ఎక్కడ సీఎం ఫోటో లేదు. నా ఫోటో లేదు. మెగా డిఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసాం. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తీసుకొచ్చాం. డొక్కా సీతమ్మ పేరుతో రీజియన్ బేస్డ్ మెనూతో మధ్యాహ్నభోజన పథకం అమలు చేస్తున్నాం. త్వరలోనే రాష్ట్రం మొత్తం స్మార్ట్ కిచెన్స్ ఏర్పాటు చేస్తాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్స్ అందిస్తున్నాం. స్టూడెంట్ ఓవర్ ఆల్ డెవెలప్మెంట్ కోసం శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నాం. పాసివ్ లెర్నింగ్ నుండి యాక్టివ్ లెర్నింగ్‌కి మార్చడానికి క్లిక్కర్ మోడల్ తీసుకొచ్చాం. ఎఫఎలఎన్ -అమలు చేస్తున్నాం. లెర్నింగ్ అవుట్ కమ్ ఒక్కటే టార్గెట్‌గా పెట్టుకున్నాం. లీప్ యాప్ తీసుకొచ్చాం. పాఠశాలల్లో ఎంత చదువు చెప్పినా ఇంటి దగ్గరకు వచ్చిన తరువాత తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి. లీప్ యాప్‌లో మొత్తం వివరాలు వస్తాయి. ఇంటర్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్, మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నాం. పిల్లలకు మనం ఆస్తులు ఇవ్వకపోయినా ఫర్వాలేదు, మంచి విద్య ఇవ్వాలి. పెద్ద పెద్ద భవనాలు కట్టకపోయినా ఫర్వాలేదు... పెద్ద కలలు కనడం నేర్పాలి. డబ్బు ఇవ్వకపోయినా ఫర్వాలేదు... ధైర్యమివ్వాలి. ఎందుకంటే... ఆస్తి ఒక తరాన్ని మాత్రమే నిలబెడుతుంది. విద్య తరతరాలను నిలబెడుతుంది. మన పిల్లల భవిష్యత్తు కోసం... మన రాష్ట్ర భవిష్యత్తు కోసం... మనమందరం కలిసి ముందుకు సాగుదాం" అని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

# మీకోసం.. నేనున్నా!



- కార్యకర్తల కుటుంబాలకు మంత్రి లోకేష్ అండ
- గోదావరిలో చేపల వేటకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలతో భేటీ
- బాధిత కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహారం తీసుకున్న మంత్రి లోకేష్
- అన్ని విధాల అండగా ఉంటానని భరోసా




రంపచోడవరం (చైతన్య రథం): పార్టీ జెండా మోసే కార్యకర్త గురించి, కార్యకర్త కుటుంబ సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కార్యకర్తల సంక్షేమ విభాగాన్ని ఏర్పాటుచేసి కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు విద్య, వైద్యం, వివాహం, ఆర్థిక అవసరాలలో ఆదుకుంటూ కొండంత అండగా నిలుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా తాను వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా అండగా ఉంటానని మంత్రి నారా లోకేష్ మరోసారి నిరూపించారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఉదయం ఇటీవల గొల్లగూడెం వద్ద గోదావరిలో చేపలవేటకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన ఊకె సుశీల, తుర్రం భారతి, బాసిబోయిన బాలరాజు, ఊకె రమేష్ కుటుంబ సభ్యులను కలిశారు. బాధిత కుటుంబాలతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. జరిగిన ఘటన దురదృష్టకరమని.. ఏ కష్టమొచ్చినా తాను అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యకర్తలకు టీడీపీ ఇచ్చే ప్రాధాన్యతను, ఆరోగ్యవంతమైన కేడర్ లక్ష్యంగా నాయకులు, కార్యకర్తల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య పరీక్షల గురించి ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ వివరించారు. మరోవైపు బాధిత కుటుంబాలకు ఇప్పటికే టీడీపీ తరపును రూ.5 లక్షల ఆర్థికసాయం అందించడం జరిగింది.






















రంపచోడవరం ప్రభుత్వ హైస్కూలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులు, వారి తల్లితండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 4.0 ఫోటోఫ్రేమ్ వద్ద విద్యార్థులు, వారి తల్లితండ్రులతో చంద్రబాబు, లోకేష్‌లు ఫొటో దిగారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులు, వారి తల్లితండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థుల చదువు పురోగతి, ప్రోగ్రెస్ రిపోర్టు కార్డును స్వయంగా పరిశీలించారు.









## అతిపెద్ద ధింసా నృత్యంతో

# ప్రధానికి ఘనస్వాగతాంజలి

- ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి 3 లక్షలమంది హాజరయ్యే అవకాశం
- కూటమి నాయకులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షించాలి
- భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి లోకేష్



భోగాపురం (విజయనగరం జిల్లా): ఉత్తరాంధ్రకే తలమానికంగా రూపుదిద్దుకున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం (భోగాపురం)ను ఆగస్టు 1న ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేస్తున్న నేపథ్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నభూతో నభవిష్యత్ అనే రీతిలో విజయవంతం చేయాలని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం పరిశీలించిన అనంతరం సమీక్షించారు. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం జిల్లాలనుంచి 3 లక్షలమంది ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం, ప్రధాని మోదీజీ బహిరంగసభకు హాజరవుతారని, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. కూటమి నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రధాని సభను విజయవంతం చేయాలని కోరారు.

ప్రధాని మోదీజీకి ఘన స్వాగతం పలుకుతూ సుమారు 13 వేలమందితో దేశంలోనే అతిపెద్ద ధింసా నృత్య ప్రదర్శనకు ఏర్పాట్లు చేయాలి. ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ సభకు హాజరయ్యే ప్రజలకోసం 36 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 5 వేల బస్సులు రానున్నాయి. సభకు వచ్చేవారు బస్సు ఎక్కినప్పటి నుంచి తిరిగి వెళ్లేవరకు ఎటువంటి లోటులేకుండా మండలస్థాయి లైజన్ ఆఫీసర్లు దగ్గరుండి చూసుకోవాలి. సభకు హాజరయ్యే వారందరికీ తాగునీరు, అల్పాహారం, భోజన సదుపాయం కల్పించాలి.

ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్ల కమిటీ ముఖ్య అధికారి ఎంటి కృష్ణబాబు మాట్లాడుతూ... ప్రధాని బహిరంగసభను వీక్షించేందుకు ప్రతి 5వేలమందికి ఒక ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నాం. సీనియర్ ఐఏఎస్ అధికారులు, జాయింట్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు.

సమీక్షా సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కిలారి రాజేష్, ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, ఎంపి చింతకాయల విజయ్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, కార్యక్రమాల కమిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణరాజు, ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు (విజయనగరం), కళా వెంకట్రావు (చీపురుపల్లి), కోండ్రు మురళీమోహన్ (రాజాం), లోకం నాగమాధవి (నెల్లిమర్ల), వీఎంఆర్ డిఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, వైద్య,ఆరోగ్యశాఖ కార్యదర్శి జి వీరపాండ్యన్, విజయనగరం కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి, పౌర సరఫరాల సంస్థ ఎండి ఢిల్లీరావు, మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ ఎంఎం నాయక్, ఏపీ గిరిజన కార్పొరేషన్ ఎండి ఎస్ఎస్ శోభిక, విశాఖపట్నం రేంజి ఐజీ గోపినాథ్ జెట్టి, రవాణాశాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, విజయనగరం ఎస్పీ దామోదర్, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ డైరక్టర్ భార్గవి, ప్రోటోకాల్ (జిఏడి) డైరక్టర్ మోహన్ రావు, విజయనగరం జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, విజయనగరం డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.









చైతన్యరథం






మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో భాగంగా రంపచోడవరానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. మంగళవారం రంపచోడవరం నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్షా సమావేశం.



# జాగరంపల్లిలో లోకేష్ ప్రజాదర్బార్

- ప్రజలు, పార్టీ కార్యకర్తలను కలిసి వినతుల స్వీకరణ
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని భరోసా

రంపచోడవరం (చైతన్య రథం): మెగా పీటీఎంలో పాల్గొనేందుకు పోలవరం జిల్లా రంపచోడవరం చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. శుక్రవారం ఉదయం తాను బసచేసిన ఐ పోలవరం పంచాయతీ జాగరంపల్లి వేదిక వద్ద ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసి వివిధ సమస్యలపై విన్నవించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ఉద్యోగులు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వివిధ సమస్యలపై వారినుంచి వినతులు స్వీకరించారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అందరితో కలిసి ఫోటోలు దిగారు.














# విలువలతో కూడిన విద్యే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- కూటమి ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు
- రాష్ట్ర వ్యాప్తంగా62 వేల స్కూళ్లలో మెగా పేరెంట్ మీటింగ్స్ ఒక రికార్డు
- పది ఉత్తీర్ణతలో కృష్ణా జిల్లాను మొదటి మూడు ర్యాంకుల్లో నిలబెడతాం
- తాళ్లపాలెం జెడ్పీ హైస్కూలు మెగా పీటీఎంలో మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం (చైతన్యరథం): విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటుగా విలువలతో కూడిన జీవన విధానం అలవర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్స్ (పీటీఎం) నిర్వహిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం తాళ్లపాలెంలోని జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్స్‌లో మంత్రి పాల్గొన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. విద్యార్థులతో తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్స్ అత్యంత ఘనంగా నిర్వహించుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక పిల్లలు ఎలా చదువుతున్నారో వారికి ఏ రంగంలో ఆసక్తి ఉందో తెలుసుకోవడమే లక్ష్యంగా పేరెంట్ టీచర్ మీటింగ్స్ నిర్వహిస్తున్నాం. స్కూళ్లలో సదుపాయాలను పరిశీలించే లక్ష్యంతో స్కూల్ అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసుకున్నాం. గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 46 వేల స్కూళ్లలో నిర్వహిస్తే ప్రస్తుతం 62 వేల స్కూళ్లలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు కూడా హాజరవుతుండడం అభినందనీయం. గతేడాది నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్స్ కు విచ్చేసిన పూర్వ విద్యార్థులు దాదాపు 22 వేల స్కూళ్లను దత్తత తీసుకోవడం హర్షణీయం అన్నారు.

కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో 85 శాతం పాస్ పర్సెంటేజీ రావడం అభినందనీయమని, వచ్చే ఏడాది మాత్రం మొదటి మూడు ర్యాంకుల్లో జిల్లాను నిలబెట్టే బాధ్యత తీసుకోవాలని అధికారులకు మంత్రి రవీంద్ర సూచించారు. ఈ స్కూల్లో పదోతరగతి పరీక్షలు రాసిన 70 మందిలో 58 మంది బాలికలే ఉండడం గర్వకారణం అన్నారు. ఒకప్పుడు విద్యా వ్యవస్థను ఆట బొమ్మలా చూశారు. ఉపాధ్యాయుల్ని మద్యం షాపుల ముందు కాపలాపెట్టి అవమానించారు. ప్రైవేటు స్కూళ్లకోసం ప్రభుత్వ స్కూళ్లను మూసివేశారు. విద్యా వ్యవస్థ మొత్తాన్ని నాశనం చేశారు. కానీ నేడు విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. తల్లిదండ్రుల కష్టాన్ని విద్యార్థులంతా గుర్తించేలా ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి విద్యార్థికి దేశం గురించి, సమాజం గురించి, విద్యతో పాటుగా విలువలు నేర్పించడమే లక్ష్యంగా ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుతో తరగతులు చెప్పిస్తున్నామన్నారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. ఈ ఏడాది బడ్జెట్లో ఏకంగా రూ.32 వేల కోట్లు కేటాయించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. అదే సమయంలో తల్లికి వందనం పథకాన్ని ప్రతి విద్యార్థికి అందిస్తామన్న హామీ మేరకు 67 లక్షల మందికి రూ.10,500 కోట్లు చెల్లించాం. అర్హత కలిగిన ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం అమలు చేశాం. ఏపీని నాలెడ్జి కేంద్రంగా మార్చే లక్ష్యంతో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చాం. హామీ మేరకు 16,300 ఉపాధ్యాయ పోస్టుల్ని భర్తీ చేశాం. సింగపూర్ తీసుకెళ్లి ఉపాధ్యాయులకు అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నాం. త్వరలోనే మరో డీఎస్సీ నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నాం. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను మార్చబోతున్నామని మంత్రి ఉద్ఘాటించారు.

భవిష్యత్ తరాలను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తుంటే.. జగన్ రెడ్డి అండ్ కో రోజుకో కుట్ర చేస్తున్నారు. చివరికి ఉపాధ్యాయ నియామకాలపై కూడా కుట్రలు చేశారు. తప్పుడు ఆరోపణలు, తప్పుడు కేసులతో డీఎస్సీని అడ్డుకోవాలని ప్రయత్నించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని అవాంతరాలు సృష్టించినా రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్ తరాల పురోభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యార్థుల పురోభివృద్ధి

- అందుకే మెగా పీటీఎంల నిర్వహణ
- మంత్రి లోకేష్ నాయకత్వంలో విద్యాశాఖలో సమూల మార్పులు
- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టీకరణ
- కోటబొమ్మాళి మండలం యలమంచిలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మెగా పీటీఎంలో పాల్గొన్న మంత్రి



కోటబొమ్మాళి (చైతన్యరథం): తల్లితండ్రుల భాగస్వామ్యంతోనే విద్యార్థుల పురోభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్‌లు నిర్వహిస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం యలమంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం (పీటీఎం)లో మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి చదువు, లక్ష్యాలు, భవిష్యత్ ఆశయాలను తెలుసుకున్నారు. తొలుత కోటబొమ్మాళి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అనుబంధ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో రూ.1.94 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫేజ్-2 భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం ప్రభుత్వం లేదా ఉపాధ్యాయుల వల్ల మాత్రమే సాధ్యం కాదని, తల్లిదండ్రుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. 1996లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా కమిటీలను ఏర్పాటు చేసి తల్లిదండ్రులను విద్యా వ్యవస్థలో భాగస్వాములను చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

### లోకేష్ నాయకత్వంలో సమూల మార్పులు

విద్యాశాఖ అత్యంత క్లిష్టమైన శాఖ అయినప్పటికీ మంత్రి నారా లోకేష్ స్వచ్ఛందంగా ఆ శాఖను స్వీకరించి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. గతంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తూ రెండేళ్లలోనే ప్రభుత్వ పాఠశాలలకు కొత్త గుర్తింపు తీసుకొచ్చారని చెప్పారు. అందులో భాగంగానే సంవత్సరానికి రెండుసార్లు మెగా పీటీఎంలను నిర్వహిస్తూ తల్లిదండ్రులను విద్యా వ్యవస్థలో ప్రత్యక్ష భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు.

### 'తల్లికి వందనం'తో ప్రభుత్వ బడులకు పెరిగిన ఆదరణ

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' పథకం కింద రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 68 లక్షల మంది విద్యార్థులకు, 48 లక్షల మంది తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు చెప్పారు. ఈ పథకం కారణంగా గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రాష్ట్రంలో సుమారు 1.40 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని వెల్లడించారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన సౌకర్యాలు

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన యూనిఫాంలు, పుస్తకాలు, బ్యాగులు, ఆధునిక వంటశాలలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉపాధ్యాయులపై అనవసర భారం తగ్గించి, సాంకేతికతను వినియోగిస్తూ తల్లిదండ్రులు కూడా తమ పిల్లల హాజరు, చదువు, పరీక్షల వివరాలను మొబైల్ యాప్ ద్వారా తెలుసుకునే అవకాశం కల్పించామని వివరించారు.

### యలమంచిలి పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

యలమంచిలి పాఠశాలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని మంత్రి పేర్కొన్నారు. గతంలో పాఠశాలకు స్థల సమస్య ఉండేదని, ప్రజల సహకారంతో అదనపు స్థలం సమకూర్చి పాఠశాల అభివృద్ధికి కృషి చేశామని చెప్పారు. అనంతరం హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు ఇటీవల 12 మంది ఉపాధ్యాయులను నియమించామని తెలిపారు. అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, గ్రౌండ్ లెవెలింగ్, తదితర మౌలిక సదుపాయాలను కూడా త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

### విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన మంత్రి

కార్యక్రమం అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు విద్యార్థులతో కలిసి తరగతి గదులను సందర్శించి, వారి చదువు, లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఎసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు లక్ష్యం

టెక్కలి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.640 కోట్లతో తాగునీటి పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అలాగే నేరడి బ్యారేజ్ నిర్మాణానికి రూ.641 కోట్ల పరిపాలనా అనుమతి లభించిందని, అది పూర్తయితే శ్రీకాకుళం జిల్లాలో తాగునీటి సమస్యతో పాటు సాగునీటి సమస్య కూడా శాశ్వతంగా పరిష్కారమవుతుందని పేర్కొన్నారు.

### రూ.30 లక్షలతో సీసీ రహదారి ప్రారంభం

కోటబొమ్మాళి మండలం యలమంచిలి పంచాయతీలో కవిటి మల్లేశు ఇంటి నుంచి గొల్లవీధి వరకు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారిని మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం ప్రారంభించారు

# చదువు పూర్తి కాగానే ఉద్యోగాలు

- రాష్ట్రంలో విస్తృతంగా పరిశ్రమల ఏర్పాటు
- పారిశ్రామికరణతో స్థానికంగానే ఉద్యోగాలు
- విద్యకు ప్రాధాన్యమిస్తున్న సీఎం చంద్రబాబు
- పేద విద్యార్థుల ఉన్నత చదువులకు పలు సంక్షేమ పథకాలు
- నర్సాపురం మెగా పీటీఎంలో మంత్రి సవిత



నర్సాపురం (చైతన్యరథం): యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఉన్నత విద్య పూర్తికాగానే స్థానికంగానే ఉద్యోగాలు లభించేలా రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు నెలకొల్పుతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత తెలిపారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని, విద్యార్థుల డ్రాపౌట్ల నివారణే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ (పీటీఎం)తో విద్యార్థుల పురోగతి మరింత మెరుగుపడుతుందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో నియోజకవర్గ కేంద్రం నర్సాపురం స్టేషన్ పేటలోని మహాత్మాజ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నారాయణ నాయకర్‌తో కలిసి పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అన్న ఎన్టీఆర్ గురుకుల విద్యను ప్రారంభిస్తే, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అత్యధిక గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటయ్యాయన్నారు. 2014-19 మధ్య సీఎం చంద్రబాబునాయుడు 75 బీసీ గురుకులాలను ఏర్పాటు చేస్తే, నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో 12 ఎంజేపీ గురుకులా లను స్థాపించారన్నారు. బీసీ బిడ్డలు ఉన్నత విద్యలు చదవాలన్నదే ఆయన లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది విద్యా సంవత్సరంలో కొత్తగా పది బీసీ గురుకులాలను ప్రారంభించారన్నారు. బాలికల బీసీ గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అభివృద్ధి చేశారన్నారు. బీసీ గురుకులాల్లో చదవే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన, పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. బీసీ గురుకులాలు, హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా, డ్రాపౌట్ల నివారణకు పలు సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. తల్లికి వందనం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు అందజేస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.

## నివాసం ఉన్న చోటే ఉద్యోగాలు

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా యువతకు ఉద్యోగాలు కల్పించడానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషిచేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోనూ విస్తృతంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. పరిశ్రమల రాకతో ఉన్నత ఉద్యోగాలు పూర్తి కాగానే యువతకు స్థానికంగానే ఉద్యోగాలు లభించనున్నాయన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయన్నారు. ఈ రెండూ అందుబాటులోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరంగా దూసుకుపోవడం తథ్యమని మంత్రి సవిత ధీమా వ్యక్తంచేశారు.

మెగా పీటీఎం నిర్వహణతో విద్యార్థుల ప్రగతితోపాటు వారి మానసిక, శారీరక స్థితిగతులపైనా తల్లిదండ్రులకు మరింత అవగాహన కలుగుతుందన్నారు. ఈ ఏడాది మే నెలలో విడుదలైన టెన్త్, ఇంటర్ పరీక్షల్లో ఎంజేపీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే బొమ్మిడి నారాయణ నాయకర్ మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మెగా పీటీఎం నిర్వహణతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య అవగాహన పెరిగి, విద్యార్థుల అభివృద్ధికి మరింత దోహదపడతారన్నారు. అనంతరం మంత్రి సవిత...విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత సహా పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగన్ జమానాలో ఉద్యోగాల భర్తీ అవినీతిమయం

- అర్హుల చేతిలో హాల్ టిక్కెట్ ఉంటే.. అనర్హుల చేతిలో అపాయింట్‌మెంట్ లెటర్ ఉండేది
- యువత జీవితాలతో చెలగాటం ఆడారు
- కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు
- నిరుద్యోగ యువత గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదు
- పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



అమరావతి (చైతన్యరథం): జగన్ పాలనలో యువతకు నిరాశ, నిరుద్యోగం, అన్యాయం దక్కితే ... కూటమి పాలనలో, ఉద్యోగాలు, భవిష్యత్తుపై భరోసా దక్కుతోందని బాపట్ల జిల్లా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. వైసీపీ హయాంలో అర్హుల చేతుల్లో హాల్ టికెట్లు ఉండేవి.. అనర్హుల చేతుల్లో అపాయింట్‌మెంట్ లెటర్లు ఉండేవని ఒక ప్రకటనలో ఏలూరి విమర్శించారు. కూటమి పాలనలో పారదర్శకతతో ఉద్యోగాల భర్తీ జరిగితే.. వైసీపీ హయాంలో ఉద్యోగాల భర్తీ అవినీతిమయంగా జరిగింది. రోజువారి కూలీలు, వంటవాళ్లు, ఆటో డ్రైవర్లతో గ్రూప్ -1 పరీక్ష పత్రాలను మూల్యాంకనం చేయించి యువత భవిష్యత్తును చీకట్లోకి నెట్టిన నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డిది. రాత్రింబవళ్లు శ్రమించి గ్రూప్ -1 పరీక్షలు రాసిన నిరుద్యోగుల జీవితాలతో వైసీపీ నేతలు చెలగాటమాడారు. అర్హత ఉన్న నిరుద్యోగులను కాదని తాడేపల్లి ప్యాలెస్‌కు ముడుపులు చెల్లించిన వారిని ఉన్నత పదవుల్లో కూర్చొబెట్టారు. కూటమి ప్రభుత్వం పారదర్శకత, జవాబుదారీతనంతో యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతోంది. కూటమి ప్రభుత్వంలో యువత అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారు. కేవలం రెండేళ్లలోనే 29 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి 24 లక్షల ఉద్యోగావకాశాలు సృష్టించింది. అధికారంలోకి రాగానే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు, 6,100 కానిస్టేబుల్ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసింది. 10 వేలకు పైగా ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో 7 లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసింది. గతంలో 2019 ఎన్నికల ముందు 2.30 లక్షల ఉద్యోగాలు ఇస్తానని వాగ్దానం చేసిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతను మోసం చేశాడు. వైసీపీ పాలనలో కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురాకపోగా, కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల యువత భవిష్యత్తును నాశనం చేశారు. జగన్ పాలనలో ఉద్యోగాలు, ఉపాధి లేక 4100 మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారు. జగన్ పాలనలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24% నిరుద్యోగితతో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. వైసీపీ పాలనలో వేలాది కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించి వారి కుటుంబాలను రోడ్డున పడేశారు. ప్రతిష్ఠాత్మకమైన ఏపీపీఎస్సీ ని జగన్ హయాంలో అవినీతి కేంద్రంగా మార్చి, మెయిన్స్ పరీక్షల మూల్యాంకనంలో కోర్టు ఆదేశాలను కూడా గాలికి వదిలి లక్షలాది యువత జీవితాలతో చెలగాటమాడారు. యువతను గంజాయి, హెరాయిన్, డ్రగ్స్, మద్యానికి బానిసలు చేసి యువత భవిష్యత్ ని ప్రశ్నార్థకం చేశారు. నిరుద్యోగ యువత గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని ఎమ్మెల్యే ఏలూరి మండిపడ్డారు.

# క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత

**- శాప్ చైర్మన్ రవినాయుడు**

**- తిరుపతిలో "పింగ్ పాంగ్" టేబుల్ టెన్నిస్ అకాడమీని ప్రారంభించిన శాప్ చైర్మన్**



తిరుపతి (చైతన్యరథం): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందని శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు.

తిరుపతి నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన "పింగ్ పాంగ్" టేబుల్ టెన్నిస్ అకాడమీని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అకాడమీ గౌరవాధ్యక్షులు బడి సుధా యాదవ్‌తో కలిసి రవి నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఇటువంటి ఆధునిక క్రీడా అకాడమీలు ఎంతో అవసరమన్నారు. తిరుపతి వంటి క్రీడలకు అనుకూలమైన నగరంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అత్యాధునిక సౌకర్యాలతో ఆరు టేబుల్ టెన్నిస్ టేబుళ్లను ఏర్పాటు చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చిన "పింగ్ పాంగ్" అకాడమీ యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ అకాడమీ ద్వారా జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి అకాడమీలు యువతకు నాణ్యమైన శిక్షణ అందించి, భవిష్యత్‌లో దేశానికి పతకాలు సాధించే క్రీడాకారులను తీర్చిదిద్దే కేంద్రాలుగా నిలవాలని రవి నాయుడు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ, అకాడమీ సెక్రటరీ బాలసుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పేద పిల్లల చదువుకు 'తల్లికి వందనం' భరోసా

- విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత
- రాష్ట్రంలోని టీచర్లలో 80 శాతం చంద్రబాబు హయాంలో వచ్చినవారే
- ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయని జగన్
- పనిచేసే మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
- మంత్రి నిమ్మల రామానాయుడు




పాలకొల్లు (చైతన్యరథం): కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే వారందరికీ 'తల్లికి వందనం' పథకం ద్వారా రూ.13 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ ప్రతి బిడ్డ చదువుకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నియోజకవర్గ కేంద్రం పాలకొల్లులోని బీవీఆర్ఎం బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాల, దొడ్డిపట్ల జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ (పీటీఎం)ల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 67,47,110 మంది విద్యార్థులకు రూ.10,120 కోట్లను 'తల్లికి వందనం' పథకం కింద తల్లుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం మొత్తం మీద 27 లక్షల మంది విద్యార్థులకు 35 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ జరిగిందన్నారు.

ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న 47,555 మంది అంగన్‌వాడీ కార్యకర్తల పిల్లలకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. గొడ్డలి పార్టీ నేతలు 2019 ఎన్నికలకు ముందు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ మేనమామగా సాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కరికే పరిమితం చేసి మిగిలిన వారిని రోడ్డున పడేసారంటూ జగన్‌పై మంత్రి విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం మాత్రం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది నుంచే కుటుంబంలోని ప్రతి విద్యార్థికి రూ.13 వేల చొప్పున అందిస్తోందన్నారు. ఈ పథకం వల్ల చదువు మానేసిన పలువురు విద్యార్థులు తిరిగి పాఠశాలల్లో చేరుతున్నారని పేర్కొన్నారు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. మధ్యాహ్న భోజన పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించిన ఆయన, ప్రస్తుతం 'డొక్కా సీతమ్మ' పేరుతో నాణ్యమైన సన్నబియ్యం, పౌష్టికాహారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని చెప్పారు.

### ఒక్క టీచర్ పోస్టూ భర్తీ చేయని జగన్

గత ప్రభుత్వం ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయలేదని, కూటమి ప్రభుత్వం ఇప్పటికే 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో సుమారు 80 శాతం మంది చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిర్వహించిన డీఎస్సీల్లో ఎంపికైన వారేనని పేర్కొన్నారు. మొదటి తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో ఉచిత స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని చెప్పారు.

రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు , పరిశ్రమల స్థాపన ఉద్యోగ ఉపాధి అవకాశాలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను కోటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వీరికి అండగా నిలుస్తున్న ప్రధాని మోదీ సహకారంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా కూటమి బలపరిచిన అభ్యర్థులను ఏకపక్షంగా గెలిపించాలని, మంచి ప్రభుత్వాన్ని. పనిచేసే నాయకుడిని ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు.

పాలకొల్లులో జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పాలకొల్లు ఎంఈఓ శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై ప్రభాకర్ శాస్త్రి, కూటమి నాయకులు బోనం చినబాబు, ఉన్నమట్ల కబది, వల్లభు శ్రీనివాస్, పెనుమాక రామ్మోహన్రావు, శ్రీకాకొల్లు కామేశ్వరరావు, శ్రీకాకోలపు వెంకన్న, రేనా, దీప్తి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. దొడ్డిపట్లలో మామిడిసేట్టి పెద్దిరాజు, చేగొండి రవి శంకర్, బోనం నాని, మోహన్, బాలాజీ, షేరు కృష్ణ, వరబాబు జరిగిన సమావేశంలో పేరెంట్స్-టీచర్స్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు

- నాణ్యమైన విద్య, విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యం
- విద్యా వ్యవస్థ బలోపేతంపై మంత్రి లోకేష్ ప్రత్యేక దృష్టి
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- నెల్లూరులో మెగా పీటీఎంలో పాల్గొన్న మంత్రి




నెల్లూరు (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని డీఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీట్ 4.0లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులు,వారి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ఆత్మీయంగా మాట్లాడి పిల్లల చదువు, భవిష్యత్తు లక్ష్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. హైస్కూల్‌ని అద్భుతంగా నిర్మించిన డీఎస్ఆర్ కనస్ట్రక్షన్స్ అధినేత దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. కంపెనీ ప్రతినిధి నాగరాజును సన్మానించిచారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2024 ఎన్నికల సమయంలో వీఆర్ పాఠశాల అభివృద్ధికి ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే నిలబెట్టుకుని అంతర్జాతీయ స్థాయిలో పునర్నిర్మించామని చెప్పారు. వీఆర్ పాఠశాలలో చదివిన ఎంతో మంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేశారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 15 ప్రభుత్వ పాఠశాలలను దాతల సహకారంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించగా, జిల్లాకు చెందిన పారిశ్రామికవేత్తలతో పాటు ఉన్నతస్థాయిలో ఉన్న తన స్నేహితులు ముందుకు వచ్చారని తెలిపారు.

పిల్లల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించిన మంత్రి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. పేరెంట్-టీచర్స్ మీటింగ్ ఉద్దేశం విద్యార్థుల ఆసక్తులు, సామర్థ్యాలను తల్లిదండ్రుల ద్వారా తెలుసుకుని వాటికి అనుగుణంగా ప్రోత్సహించడమేనని వివరించారు. ప్రతి పాఠశాలలో తరగతి గదులతో పాటు విద్యార్థుల ప్రతిభ, వికాసానికి అవసరమైన 18 రకాల ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చదువుతో పాటు సంగీతం, క్రీడలు తదితర రంగాల్లో విద్యార్థులకు ఆసక్తి ఉన్న వాటిలో శిక్షణ అందిస్తామని చెప్పారు.తన విద్యార్థి దశను గుర్తు చేసుకున్న మంత్రి, తాను పదో తరగతిలో ఒకసారి విఫలమైనప్పటికీ పట్టుదలతో చదివి తర్వాత ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై, ఎస్వీ యూనివర్సిటీలో ప్రథమ స్థానం సాధించానని తెలిపారు. బాల్యంలో తన గురువు నారాయణమూర్తి మాస్టారు వేసిన బలమైన పునాది తన జీవితాన్ని మార్చిందన్నారు. తాను చదివిన పాఠశాలలోనే పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుడిగా పనిచేసిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, తల్లిదండ్రులు పెద్దగా చదువుకోక పోయినా విద్యపై ఆసక్తి, కృషితో ఈ స్థాయికి చేరుకున్నానని చెప్పారు.

నెల్లూరు జిల్లాలో పుట్టి పెరిగినందుకు గర్వంగా ఉందన్న మంత్రి, నారాయణ విద్యాసంస్థల్లో దేశవ్యాప్తంగా 6 లక్షల మంది విద్యాభ్యాసం చేయగా, 60 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 23 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వచ్చే నెల ఒకటో తేదీ నుంచి నారాయణ గ్రూప్ ఆధ్వర్యంలో ఉచితంగా ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ అందజేస్తామని ప్రకటించారు. తాను వీఆర్సీ లో చదివే రోజుల్లో పేదరికం కారణంగా స్కూల్ కి నడిచి వెళ్ళేవాడినని, చాలా కష్టాలు పడ్డానని చెప్పారు. అలాంటి కష్టం ఉండకూడదనే 6 కోట్ల రూపాయల సొంత నిధులతో 10 వేల సైకిళ్లు కొనుగోలు చేశామని,ఈ నెల 27న తొలివిడతలో 7 వేల సైకిళ్లను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయనున్నామని తెలిపారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు కనీస వసతులు లేక ఎదుర్కొన్న ఇబ్బందులు నేటి పిల్లలు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఫెయిల్ అయ్యారనో, మార్కులు తక్కువ వచ్చాయనో పిల్లలను తల్లితండ్రులు మందలించటం సరికాదన్నారు. సరైన ప్రోత్సాహం గైడెన్స్ ఇచ్చి మార్పు తీసుకు రావాలని సూచించారు. తాను ఏ దేశానికి వెళ్లినా నారాయణ విద్యార్థులు తారసపడతారని వాళ్లని చూస్తే చాలా సంతోషం వేస్తుందన్నారు. ఒక ఉపాధ్యాయుడికి అంతకు మించిన ఆనందం ఉండదన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, డిఈఓ బాలాజీ రావు, ఎంఈఓ తిరుపాల్, ప్రిన్సిపాల్ పద్మావతి, డివిజన్ టీడీపీ నేతల అన్నంగి ప్రసాద్, బీజేపీ నేత మిడతల రమేష్, టీచర్స్,పేరెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువులకు అండగా ప్రభుత్వం

**- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**




సాలూరు (చైతన్యరథం): పేద విద్యార్థుల చదువులకు ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమశాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు మండలం మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన "మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ - 4.0" లో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం విద్యకు భరోసా కల్పిస్తోందన్నారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా పథకం లబ్ధిదారులు, పంపిణీ చేసిన నిధుల వివరాలకు ఆమె వెల్లడించారు.

*సాలూరు:* 30,146 మంది పిల్లలు - 22,348 మంది తల్లులు - రూ. 45.21 కోట్లు.

*కురుపాం:* 33,029 మంది పిల్లలు - 23,369 మంది తల్లులు - రూ. 49.54 కోట్లు.

*పార్వతీపురం:* 22,711 మంది పిల్లలు - 16,840 మంది తల్లులు - రూ. 34.07 కోట్లు.

*పాలకొండ:* 26,905 మంది పిల్లలు - 18,486 మంది తల్లులు - రూ. 27.73 కోట్లు.

*పార్వతీపురం మన్యం జిల్లా మొత్తం:* 1,15,001 మంది పిల్లలు - 81,598 మంది తల్లులు - రూ. 172.50 కోట్లు.

రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాలలో 5,08,609 మంది పిల్లలకు సంబంధించి 4,57,881 మంది తల్లుల ఖాతాల్లో రూ. 648.80 కోట్లు జమ చేశామన్నారు.



రాష్ట్రం మొత్తం మీద తల్లుల ఖాతాల్లో రూ. 10 వేల కోట్లకు పైగా జమ చేశామని తెలిపారు. తల్లికి వందనం వంటి విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలిచే సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి మంత్రి సంధ్యారాణి గారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో విద్యా వాతావరణాన్ని పరిశీలించిన మంత్రి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి భోజన నాణ్యత, పరిశుభ్రత, అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. పిల్లలు మొబైల్ ఫోన్లు ఉపయోగిస్తున్నప్పుడు వారు ఏమి చూస్తున్నారో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని, వారి చదువుపై దృష్టి పెట్టేలా మార్గనిర్దేశం చేయాలని మంత్రి సూచించారు. ప్రతి విద్యార్థి పెద్ద లక్ష్యాలను పెట్టుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రభుత్వం ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ సమష్టిగా కృషితోనే విద్యార్థుల పురోభివృద్ధి సాధ్యమని మంత్రి సంధ్యారాణి అన్నారు.



# విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

**- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి (చైతన్యరథం): విద్యా వ్యవస్థ బలోపేతానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.అద్దంకి నియోజక వర్గం, జె.పంగులూరు మండలంలో శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. మండలంలోని రేణింగవరం - అలవలపాడు మధ్య రూ. 2.30 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. రేణింగవరంలో రూ. 90 లక్షలతో నిర్మించే పురాణ కాలక్షేప మండపానికి భూమి పూజ చేశారు. అనంతరం రేణింగవరంలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి, జిల్లా కలెక్టర్ రాజాబాబు పాల్గొన్నారు. రేణింగవరం ఉన్నత పాఠశాలకు చెందిన 88మంది విద్యార్థులకు దాతల సహాయంతో సమకూర్చిన ఉచిత సైకిళ్లను మంత్రి గొట్టిపాటి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అద్దంకి నియోజవర్గంలోని విద్యార్థులకు దాతల సహాయంతో దాదాపు రూ. 6 కోట్లకుపైగా విలువైన సుమారు 11,300 సైకిళ్లు పంపిణీ చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రహదారుల నిర్మాణం, రోడ్ల మరమత్తులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అద్దంకి నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు సుమారు రూ. 100 కోట్లతో తారు రోడ్ల నిర్మాణం చేపట్టి గ్రామాల మధ్య అనుసంధానం మరింత అభివృద్ధి చేస్తున్నాం. తల్లిదండ్రులు, టీచర్ల సమన్వయం కోసమే మెగా పేరెంట్స్, టీచర్ల సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. పేద విద్యార్థుల చదువుల కోసమే తల్లికి వందనం ద్వారా రూ. 10,000 కోట్లకు పైగా కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. విద్యా వ్యవస్థ బలోపేతానికి 16,000పైగా టీచర్ పోస్టులను భర్తీ చేశాం. విద్యా వ్యవస్థకు నష్టం కలిగించేలా మెగా డీఎస్సీ పై వైసీపీ నేతలు అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. విద్యా వ్యవస్థ బలోపేతమైతే అన్ని వ్యవస్థలూ గాడిలో పడతాయన్న ఉద్దేశంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి ఏడాదీ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తున్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులే మంచి విద్యార్థులుగా భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలి. త్వరలోనే ఇంధన శాఖలో 630 ఖాళీలను భర్తీ చేస్తున్నామన్న మంత్రి గొట్టిపాటి.. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటున్న దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.

## స్వర్ణ భవిత వనరుల కేంద్రాలతో..

# ప్రత్యేక అవసరాల పిల్లలకు నాణ్యమైన సేవలు

**- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్**



రేపల్లె (చైతన్యరథం): ప్రత్యేక అవసరాల పిల్లలకు నాణ్యమైన సేవలు అందించేందుకు స్వర్ణ భవిత వనరుల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం బాపట్ల జిల్లా రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రూ. 29.30 లక్షలతో నూతనంగా నిర్మించిన స్వర్ణ భవిత ప్రత్యేక అవసరాల పిల్లల వనరుల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలసి మంత్రి ప్రారంభించారు.

కేంద్రంలోని గదులు, వివిధ సౌకర్యా లను పరిశీలించి అక్కడ విద్యనభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాల పిల్లలను మంత్రి సత్యప్రసాద్ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాల ను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందన్నారు.

వారికి నాణ్యమైన విద్య, చికిత్స, థెరపీ, పునరావాస సేవలు ఒకే వేదికపై అందించాలనే లక్ష్యంతో స్వర్ణ భవిత కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి చిన్నారి ప్రతిభను వెలికితీసి వారి భవిష్యత్తును మరింత మెరుగుపరిచేలా అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాల పిల్లలకు అవసరమైన విద్యా, వైద్య, థెరపీ సేవలను సమగ్రంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. స్వర్ణ భవిత కేంద్రం ద్వారా పిల్లలకు నిపుణుల సేవలు అందేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బీ శ్రీదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మాన్యువల్ స్కావెంజింగ్‌కు స్వస్తి పలుకుతాం

- సఫాయి కార్మికులకు యంత్రాలే భరోసా
- పురపాలక మంత్రి నారాయణ స్పష్టీకరణ
- రూ.2.10 కోట్ల రుణాలతో కొనుగోలు చేసిన ఆరు వాహనాలను ప్రారంభించిన మంత్రి



నెల్లూరు (చైతన్యరథం): సఫాయి కార్మికుల ఆర్థిక స్వావలంబన, పరిశుభ్రతా వ్యవస్థ ఆధునీకరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని స్టోన్‌హౌస్ పేటలో జాతీయ సఫాయి కర్మచారి అభివృద్ధి కార్పొరేషన్ రుణాలతో కొనుగోలు చేసిన నాలుగు నాలా క్లీనింగ్ మిషన్లు, రెండు 12 టన్నుల టిప్పర్లను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం నాలా క్లీనింగ్ ట్రాక్టర్‌ను స్వయంగా నడిపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో జాతీయ సఫాయి కర్మచారి అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా 22 మంది లబ్ధిదారులకు రూ.2.10కోట్ల సబ్సిడీ రుణాలు అందించామని చెప్పారు.ఆ రుణాలతో రూ.1.10కోట్ల విలువైన నాలుగు నాలా క్లీనింగ్ యంత్రాలు, రూ.1 కోటి విలువైన రెండు టిప్పర్లు కొనుగోలు చేయడం అభినందనీయమన్నారు. ఈ వాహనాలను నెల్లూరు కార్పొరేషన్ అద్దెకు తీసుకోవడం వల్ల లబ్ధిదారులకు ప్రతి నెలా స్థిరమైన ఆదాయం లభిస్తుందని, ఇది సంక్షేమంతోపాటు శాశ్వత ఉపాధికి దోహదపడే కార్యక్రమమని పేర్కొన్నారు. సఫాయి కార్మికులు నగర ఆరోగ్యాన్ని కాపాడే పరిశుభ్రత యోధులని కొనియాడిన మంత్రి, గతంలో చేతులతో చేసిన పనులను ఇప్పుడు యంత్రాల ద్వారా నిర్వహించడం వల్ల వారి భద్రత, ఆరోగ్యం, గౌరవం పెరుగుతాయన్నారు. మాన్యువల్ స్కావెంజింగ్ పూర్తిగా అంతమై సాంకేతిక ఆధారిత పరిశుభ్రత వ్యవస్థ అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. చెత్త సేకరణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా రెండు వేలఎలక్ట్రిక్ ఆటోలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంజూరు చేశారని, వాటిలో కొన్ని ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కోసం కేంద్రం మంజూరు చేసిన రూ.3వేల కోట్ల నిధులను గతప్రభుత్వం వినియోగించలేదని విమర్శించారు. పరిశుభ్రమైన నెల్లూరు నిర్మాణంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం బీవీఎస్ పాఠశాలలో జరుగుతున్న ఆధునీకరణ పనులను మంత్రి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నగరంలోని 8, 9 డివిజన్లలో రోడ్లు, కాలువల నిర్మాణ పనులను తనిఖీ చేసి నాణ్యతపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. పర్యటనలో ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగిన మంత్రి, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి స్థానిక బజ్జీల బండి వద్ద సామాన్యుడిలా బజ్జీలు తిని అందరినీ ఆశ్చర్యపరిచారు.

డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ నగరాభివృద్ధి, పేదల సంక్షేమానికి మంత్రి నారాయణ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల కోసం రూ.6 కోట్లతో 10 వేల సైకిళ్లు కొనుగోలు చేశారని, తొలి విడతగా ఈ నెల 27న 7 వేల సైకిళ్ల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, అసిస్టెంట్ కమిషనర్ రేష్మా, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, టీడీపీ నాయకులు కిన్నెర సాగర్, బాలాజీ, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.





## భోగాపురం విమానాశ్రయానికి 20 పీఎం ఈ-బస్సులు

- విశాఖ స్టీల్ సిటీ డిపోలో ప్రారంభించిన మంత్రి మండిపల్లి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా
- అధికారులతో కలిసి బస్సులో ప్రయాణించిన మండిపల్లి, పల్లా
- రాష్ట్రానికి రానున్న 1050 ఈ బస్సులు- విశాఖకు 100 కేటాయింపు



విశాఖపట్నం (చైతన్యరథం): భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి పర్యావరణహిత, అత్యాధునిక ప్రజా రవాణా సేవలను అందించే దిశగా పీఎం ఈ-బస్సులను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం విశాఖ స్టీల్ సిటీ డిపోలో ప్రారంభించారు. ప్రధానమంత్రి ఈ-బస్ సేవా పథకం ద్వారా రాష్ట్రానికి రానున్న 1,050 ఈ బస్సుల్లో విశాఖకు కేటాయించిన 100 బస్సుల్లో 20 బస్సులను భోగాపురం విమానాశ్రయానికి ప్రత్యేకంగా నడపనున్నారు. గాజువాక-ఎన్ఏడీ-ఆనందపురం, అలాగే గాజువాక-రైల్వే స్టేషన్-ఆర్టీసీ కాంప్లెక్స్-సిరిపురం మార్గాల్లో ఈ బస్సులు సేవలందించనున్నాయి. 12 మీటర్ల పొడవు, ఎయిర్ సస్పెన్షన్, ఆటోమేటిక్ డోర్లు, 35 సీట్ల సామర్థ్యం, దివ్యాంగుల కోసం వీల్‌చైర్ లిఫ్ట్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో రూపొందిన ఈ బస్సులు విశాఖ నగరం-భోగాపురం విమానాశ్రయం మధ్య వేగవంతమైన, సురక్షితమైన, కాలుష్యరహిత రవాణాను అందిస్తూ రాష్ట్రంలో గ్రీన్ మొబిలిటీకి మరో కీలక మైలురాయిగా నిలవనున్నాయి.



## నాడు బీసీల గొంతు కోసి..
## నేడు గర్జన పేరుతో డ్రామాలు

**- వైసీపీ బీసీ గర్జనపై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్**



అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో బీసీలను నిలువునా ముంచేసిన జగన్ రెడ్డి, వైసీపీ నేతలు నేడు బీసీ గర్జన అనటానికి సిగ్గు పడాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. వైసీపీ తలపెట్టిన బీసీ గర్జన సభపై శుక్రవారం ఒక ప్రకటనలో మంత్రి రవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాలనలో బీసీల పీకలు కోసి.. నేడు గర్జన అనడానికి సిగ్గుండాలన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 34 శాతం నుండి 24 శాతానికి కుదించి నీచ చరిత్ర వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. ఐదేళ్లలో బీసీలకు ఎంత బడ్జెట్ ఇచ్చారో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని నిలదీశారు. బీసీ బాలుడు అమర్నాథ్ గౌడ్ ను అత్యంత కిరాతకంగా పెట్రోల్ పోసి తగలబెట్టినపుడు జగన్ రెడ్డి ఎక్కడున్నాడు? బీసీ నాయకుడు తోట చంద్రయ్యను నడి రోడ్డుపై పీక కోసి చంపినోళ్లను వెనకేసుకు రావడం బీసీలను ఉద్ధరించడమా? ఒక వ్యక్తిని బైకుతో గుద్దించి చంపేసినందుకు కేసులు పెడితే బీసీలపై కక్ష అంటున్న వైసీపీ నేతలకు చనిపోయిన బీసీ వ్యక్తి కుటుంబం కనిపించడం లేదా? బీసీల శవాలపై జగన్ రెడ్డి కుటుంబం రాజకీయం చేయడాన్ని చరిత్ర మరచిపోలేదు. ఐదేళ్ల పాలనలో బీసీలకు ఏం ఉద్ధరించారో చెప్పగలరా? అధికారంలో ఉన్నపుడు పీకలు కోసి.. అధికారం పోయాక బీసీలతో రాజకీయం చేస్తామంటే సహించేది లేదని మంత్రి రవీంద్ర హెచ్చరించారు.

# రాష్ట్ర రహదారులకు కొత్త సొగసు

- ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
- మొదటి ఆరు నెలల్లోనే రూ.861 కోట్లతో 20 వేల కి.మీ. గుంతల రహదారులకు మరమ్మతులు
- తరువాత మరో రూ.3 వేల కోట్లు కేటాయింపు
- రెండేళ్లలో రహదారులకు రికార్డ్ స్థాయిలో నిధులు ఖర్చు
- గొడ్డలి పార్టీ హయాంలో నరకకూపంగా రహదారులు
- నేడు రాష్ట్రంలో రోడ్ డాక్టర్ సేవలు, ఏఐతో సమస్యకు చెక్

| రోడ్డు వివరాలు | 2014-19 | 2019-24 | 2024-26 |
|---|---|---|---|
| సీసీ రహదారులు | 25,194 కి.మీ. | 1,800 కి.మీ. | 5,050 కి.మీ. |
| బీటీ రహదారులు | 22,283 కి.మీ. | 737 కి.మీ. | 2,500 కి.మీ. |
| రాష్ట్ర రహదారులు | 2,772 కి.మీ. | 1,244 కి.మీ. | 1,307 కి.మీ. నిర్మాణం పూర్తి. రూ.3 వేల కోట్లతో నూతన రహదారులు |
| జాతీయ రహదారులు | 2,870 కి.మీ. | 1,606 కి.మీ. | రూ.58,817 కోట్లతో 2,594 కి.మీ. అభివృద్ధి |
| రహదారి మరమ్మతులు | 12,022 కి.మీ. | 7,600 కి.మీ. | 20,058 కి.మీ. |
| భారతమాల ప్రాజెక్టులు | 5 ప్రాజెక్టులకు రూ.36 వేల కోట్లతో ఆమోదం | రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడంతో రద్దు | 7 ప్రాజెక్టులు రూ.6,280 కోట్లతో పనులు |
| గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారులు | 3 | 1 | 4 |

కరెంట్ అనాలిసిస్
తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం
ప్రవీణ్ బోయ, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

రాష్ట్రంలో రహదారులపై ప్రయాణం అంటే భయపడే రోజుల నుంచి అత్యాధునిక నాణ్యతతో నిర్మించిన రోడ్లపై ప్రజలు ప్రశాంతంగా ప్రయాణం చేసేలా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేసి చూపించింది. ఎన్నికల ముందు కేవలం హామీలు ఇవ్వడమే కాకుండా ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే చేసి చూపించింది. 2025 సంక్రాంతి కల్లా గుంతలు లేని రహదారులుగా రాష్ట్రాన్ని మార్చేసింది. అటు రహదారుల నిర్మాణంలో నూతన టెక్నాలజీని అమలు చేస్తూ భవిష్యత్ రోజుల్లో కూడా రహదారులు దెబ్బతినకుండా ఉండేలా నిర్మిస్తోంది. సీఎం చంద్రబాబు విజన్ 2047 లక్ష్యానికి అనుగుణంగా ఈ రెండేళ్ల పాలనలో రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఉత్తమ మౌలిక సదుపాయాల కల్పన కల్పించే రాష్ట్రంగా అభివృద్ధి చేస్తోంది.

రహదారులు భవనాల శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాలను పట్టణాలు, నగరాలతో అనుసంధానం చేస్తూ ప్రగతి మార్గాలను రూపొందిచేలా ప్రభుత్వం పనిచేస్తోంది. అధికారం చేపట్టిన మొదటి ఆరు నెలల్లోనే రూ.861 కోట్లతో "మిషన్ పాత్ హోల్ ఫ్రీ"కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, రాష్ట్రాన్ని గుంతల రహితంగా తీర్చిదిద్దే లక్ష్యం సాధించింది. అనుకున్న సమయానికి 20,060కి.మీ. రహదారులను మరమ్మతు చేసి రికార్డు సృష్టించింది. మరో రూ.3,000 కోట్లు కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనులు చేస్తోంది.

## గత ప్రభుత్వ వారసత్వం వదిలిన దుస్థితి

అధ్వాన్నమైన రహదారులు, అస్తవ్యస్తమైన పాలన సాగించి జగన్ రెడ్డి ప్రజలకు ఐదేళ్లు నరకం చూపించాడు. రోడ్డు ఎక్కాలంటేనే జనం భయపడిపోయారు. కనీసం రహదారుల మరమ్మతులకు కూడా నిధులు ఇవ్వలేదు. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి రూ.14,312 కోట్లు కేటాయించి రూ.12,046 కోట్లు ఖర్చు చేసింది. అయితే వైసీపీ పాలనలో రూ.2,300 కోట్ల బకాయిలతో కలిపి కేవలం రూ.7,334 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం ద్వారా ఆర్ అండ్ బీ రంగాన్ని నిర్వీర్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సమయానికి రాష్ట్రంలోని సుమారు 30 వేల కి.మీ. (50%) రహదారులు మరమ్మతులు చేయాల్సిన దుస్థితిలో ఉన్నాయి. ఐదేళ్ల వైసీపీ పాలనలో రహదారుల రిపేర్లు, మరమ్మతులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షా 15 వేల రోడ్డు ప్రమాదాలు జరిగి, 43 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. రహదారుల భద్రత కోసం కేవలం రూ.10 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే, అమరావతి రింగ్ రోడ్ వంటి కీలక ప్రాజెక్టులను నిలిపివేయడం, భారత్ మాల కింద 5 జాతీయ రహదారుల నిర్మాణాన్ని ఆపేయడం వంటి చర్యలు రాష్ట్ర అభివృద్ధిని కుంటుపడేలా చేశాయి.


విజయనగరం డివిజన్: బొబ్బిలి- తెర్లాం రోడ్డు మీదుగా విజయనగరం జిల్లాలోని రెజేరు రోడ్డు 6/4 కి.మీ వద్ద.. ఇప్పటి, గతంలో పరిస్థితి

## అధికారంలోకి రాగానే బకాయిల విడుదల

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే రూ.922 కోట్ల బకాయిలను చెల్లించి రహదారి పనులకు కొత్త ఊపు అందించింది. ప్రస్తుతం రాష్ట్రంలో చిన్న చిన్న వంతెనల మరమ్మతులు మినహా దాదాపు 20 వేల కి.మీ. (99%) రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దింది. పీపీపీ మోడల్‌లో 1,332 కి.మీ. మేర 18 రోడ్లకు వయబిలిటీ స్టడీ చేపట్టి,709 కి.మీ. మేర 12 రోడ్లను రూ.5,231 కోట్లతో అమలు చేస్తోంది. ఇప్పటి వరకు రహ దారులు భవనాల శాఖ రూ.7,971 కోట్ల నిధులతో పనులు చేపట్టి, రూ.2,662 కోట్లు బిల్లులు చెల్లిం చింది. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌తో రూ.4,944కోట్లతో 6,534 కి.మీ. కొత్త రహదారుల నిర్మాణం కోసం ఒప్పందం చేసుకుంది.

## జాతీయ స్థాయిలో తొలి స్థానం

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 8,360 కి.మీ. జాతీయ రహదారులు ఉన్నాయి. జాతీయ రహదారుల సాంద్రతలో (ప్రతి లక్ష మందికి 17.64 కి.మీ.) దేశంలోనే తొలి స్థానంలో ఉంది. 2025-26లో రహదారుల అభివృద్ధికి రూ.5,085కోట్ల కేటాయింపులతో దేశంలో రెండవ స్థానం సాధించింది. 2024-25లో 770 కి.మీ. జాతీయ రహదారులు పూర్తి చేసి రూ.11,325 కోట్లు ఖర్చు చేసింది. 2025-26లో రూ.12,500 కోట్లతో 789 కి.మీ. లక్ష్యం నిర్దేశించింది. ప్రస్తుతం రూ.55,506 కోట్ల వ్యయంతో 2,487కి.మీ. మేర 111 పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయి.


అమలాపురం డివిజన్: డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమలోని కడియం - వెదురుమూడి రహదారి 16.6 కి.మీ వద్ద.. ఇప్పటి, గతంలో పరిస్థితి

ఎన్‌హెచ్‌ఏఐ మరియు మోర్త్ కలిపి రూ.98,635 కోట్లతో 1,902 కి.మీ. మేర 49 పనులు పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

## రోడ్లపై గుంతల గుర్తింపునకు ఏఐ సాంకేతికత

రాష్ట్రంలోని 45 వేల కి.మీ. రోడ్లపై ఏర్పడిన గుంతలను గుర్తించి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.4 కోట్ల అంచనా వ్యయంతో డ్యాష్ క్యామ్ సర్వేకు శ్రీకారం చుట్టింది. కారు ముందు అద్దంపై హై-రిజల్యూషన్ డ్యాష్ క్యామ్‌ను ఏర్పాటు చేసి తీసే వీడియో ఫుటేజీని ఏఐ (కృత్రిమ మేధస్సు) సాంకేతికతతో విశ్లేషించడం ద్వారా రోడ్లపై గుంతలు, ఇతర లోపాలను జియో కోఆర్డినేట్స్ విధానంలో ప్రభుత్వం స్పష్టంగా గుర్తిస్తోంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ పైలట్ ప్రాజెక్ట్‌లో 813.2 కి.మీ. మార్గాలను సర్వే చేయగా 172.1 కి.మీ. రోడ్డు గుంతలమయంగా తేలడంతో, ఆ ప్రాంతాల్లో ప్రభుత్వం వెంటనే మరమ్మతు చర్యలకు సిద్ధమయింది.

## గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి రాష్ట్ర రహదారులు

బెంగుళూరు-కడప-విజయవాడ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 544 జీ నిర్మాణంలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా వేదికగా రికార్డు స్థాయి మైలురాళ్లు నమోదయ్యాయి. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) ఆధ్వర్యంలో పుట్టపర్తి మండలం వంకరకుంట-సాతార్లపల్లి, వానవోలు-వోదులపల్లె సెక్షన్ల పరిధిలో చేపట్టిన పనులు అత్యంత వేగంగా పూర్తి చేశారు. ఇందులో భాగంగా కేవలం 24 గంటల వ్యవధిలో 28.95 కి.మీ. తారు రోడ్డును నిర్మించడంతో పాటు 10,675 మెట్రిక్ టన్నుల బిట్యుమినస్ కాంక్రీట్‌ను ఉపయోగించడం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు నమోదయ్యాయి. జనవరి 5 నుంచి 11వ తేదీ వరకు నిరంతరాయంగా (డే అండ్ నైట్) సాగిన ఈ పనుల్లో మొత్తం 57,500 మెట్రిక్ టన్నుల కాంక్రీటును వాడారు. కేవలం 6 రోజుల్లోనే 52 కిలోమీటర్ల మేర రహదారిని (156 లేన్ కిలోమీటర్లు) పూర్తి చేసి, గతంలో ఉన్న 84.4 లేన్ కిలోమీటర్ల ప్రపంచ రికార్డును ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర రహదారుల శాఖ అధిగమించింది.

## రోడ్ డాక్టర్ సేవలు

వాహనదారులకు రోడ్లపై గుంతల ఇబ్బందులను తొలగించేందుకు గంటల వ్యవధిలోనే గోతులు పూడ్చే 'రోడ్ డాక్టర్' మొబైల్ వాహనాల సేవలు రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. తాడేపల్లి-మంగళగిరి నగరపాలక సంస్థలో ప్రయోగాత్మకంగా విజయవంతమైన ఈ ప్రాజెక్ట్‌ను, సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రెండో దశలో తిరుపతి, గుంటూరు, రాజమహేంద్రవరం, కాకినాడ నగరాలకు విస్తరించగా.. ఇప్పటివరకు ఈ ఐదు నగరాల్లో 16,918 కిలోమీటర్ల పొడవైన 8,457 గోతులను పూడ్చారు. పాత పద్ధతిలో ఇంజినీర్లు అంచనాలు తయారు చేసి టెండర్లు పిలిచేసరికి కనీసం మూడు నెలలు పట్టేది కాగా, 'రోడ్ డాక్టర్' ద్వారా సమయం, నిధులు భారీగా ఆదా అవుతున్నాయి.

తాజాగా శ్రీ సత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ-కదిరి (ఎన్‌హెచ్-42) రహదారిని 2 లేన్ల నుంచి పేవ్డ్ షోల్డర్లతో కూడిన 4 లేన్ల జాతీయ రహదారిగా విస్తరించేందుకు రూ.679.71 కోట్లకు కేంద్రం ఓకే చెప్పింది. ఈ ప్రాజెక్టుతో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు బెంగళూరు-విజయవాడ-కోల్‌కతా (బీకేవీ) ఎక్స్‌ప్రెస్‌వే, తిరుపతి, చెన్నైతో మెరుగైన అనుసంధానం లభించనుంది. ఫలితంగా ప్రయాణ, సరుకు రవాణా సమయం తగ్గి, ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రాంతీయ లాజిస్టిక్స్, వాణిజ్య, ఆర్థిక కార్యకలాపాలకు ఊతం లభిస్తుంది. మౌలిక సదుపాయాలే అభివృద్ధికి పునాది అనే నమ్మకంతో చంద్రబాబు ప్రభుత్వం రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, పోర్టుల అనుసంధాన మార్గాలను వేగంగా అభివృద్ధి చేస్తోంది. స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా ఆధునిక రవాణా వ్యవస్థను నిర్మించి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తోంది.


పెద్దాపురం డివిజన్: కాకినాడ జిల్లాలోని జెడ్ రాగంపేట ఎన్‌హెచ్ 16 నుండి నాయకంపల్లికి వెళ్లే రహదారిలో 5.200 కిలోమీటర్ల వద్ద.. ఇప్పటి, గతంలో పరిస్థితి

- విద్యుత్ రంగానికి వెలుగుల కాంతి
- కూటమి సర్కారు హయాంలో ఇంధన విప్లవం
- రూ.1.29 లక్షల కోట్ల నష్టాల నుంచి కోలుకుంటూ.. వెలుగుల దిశగా ఆంధ్రప్రదేశ్
- చంద్రబాబు మార్క్ సంస్కరణల ఫలితం
- 'గ్రీన్ ఎనర్జీ'లో రూ.7 లక్షల కోట్లు పెట్టుబడులు
- రెండేళ్లలో జాతీయ స్థాయిలో 41 పురస్కారాలు
- పీఎం సూర్యఘర్ పథకంలో దేశంలో మొదటి స్థానం



# పవర్ ఫుల్ పాలన

కరెంట్ అనాలిసిస్
తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

**నీలం నాయుడు, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

రాష్ట్ర అభివృద్ధిలో కీలకమైన విద్యుత్ రంగం కూటమి ప్రభుత్వంలో వెలుగు జిలుగులతో పరుగులు పెడుతోంది. ఎన్నికల హామీలో పేదలకు ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ ఛార్జీలు ఒక్క రూపాయి పెంచకుండా పేదల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం నిలిచింది. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగంలో జరిగిన సుమారు రూ.1.29 లక్షల కోట్ల నష్టాన్ని సవరిస్తూనే పేదలకు 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ అందిస్తోంది. పునరుత్పాదక ఇంధన రంగంలో సుమారు 7లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి విద్యుత్ డిమాండ్ తగ్గించడంతో పాటు పర్యావరణానికి మేలు చేకూర్చుతూ బాధ్యతాయుతమైన పాలన అందిస్తున్నారు. రెండేళ్లలో ఈ రంగంలో సాధించిన ప్రగతికి గుర్తింపుగా జాతీయ స్థాయిలో 41 పురస్కారాలు అందుకోవడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన మార్కుకు నిదర్శనం.



## పేదలపై పైసా భారం లేదు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగంలో సమగ్ర సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఆర్థిక సుస్థిరత, గ్రీన్ ఎనర్జీ విస్తరణ అనే మూడు ప్రధాన లక్ష్యాల సాధనపై దృష్టి సారించింది. ఈ రెండేళ్లలో సుమారు రూ.20,288 కోట్ల ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరించింది. ఇప్పుడు తాజాగా మరో రూ.940 కోట్ల ట్రూడౌన్ ఛార్జీలను భరించేందుకు మరోసారి సిద్ధమైంది. ఈ మేరకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు (డిస్కంలు) ఇప్పటికే విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఎదుట పిటిషన్ దాఖలు చేశాయి. ఈ నిర్ణయంతో 1.30 కోట్ల మంది గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలకు మేలు చేకూర్చాలనే సద్దుదేశ్యంతో Fuel and Power Purchase Cost Adjustment (FPPCA) ప్రక్రియ ద్వారా యూనిట్‌కు 13 పైసలు మేరకు తగ్గించి చరిత్రలో తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేశారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.3.80 వసూలు చేస్తే.. నేడు అదే రైతులకు యూనిట్ రూ.1.50కు తగ్గించారు. రాష్ట్రంలోని వాణిజ్య కేటగిరీ వినియోగదారులకు యూనిట్ ధరను రూ.12.25 నుంచి రూ.9.95కు తగ్గించి వ్యాపారస్తులకు ప్రభుత్వం అండగా నిలిచింది. కుటీర పరిశ్రమలకు లోడ్ పరిమితి 10 హెచ్‌పీ నుంచి 20 హెచ్‌పీకి పెంచడం ద్వారా సుమారు 18వేల మంది చిన్న పరిశ్రమల యజమానులకు లబ్ధి చేకూర్చారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.6వేల కోట్లతో 200 సబ్ స్టేషన్లు నిర్మించి లో ఓల్టేజీ సమస్యలకు పరిష్కారం చూపారు. రెండేళ్లలో 44,576 సర్క్యూట్ కిలోమీటర్ల మేర Transmission, Distribution నెట్‌వర్క్ విస్తరణ చేపట్టింది.

## విద్యుత్ కొనుగోలుపై 52 పైసలు తగ్గింపు


జగన్ రెడ్డి హయాంలో సొంత వారికి కాంట్రాక్టులు కట్టబెట్టి వేల కోట్ల ప్రజాధనాన్ని వైసీపీ నాయకులు దోచుకున్నారు. యూనిట్ విద్యుత్ ధరను రూ.5.42కు కొనుగోలు చేసి ఆ భారాన్ని ప్రజల నెత్తిన మోపారు. నేడు ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ ధరను రూ.4.90 వరకు తగ్గించింది. రెండేళ్లలో యూనిట్‌కు మొత్తం 52 పైసల మేర తగ్గించింది. 2029 నాటికి రూ.1.19కే తగ్గించేలా లక్ష్యంగా పెట్టుకున్నారు.

## 'గ్రీన్ ఎనర్జీ'లో పరుగులు

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 ద్వారా ఏపీని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతుంది. ఈ రెండేళ్లలో 4.46 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని అదనంగా సాధించింది. రూ.6.92 లక్షల కోట్ల పెట్టుబడులు, 5.44 లక్షల మందికి ఉపాధి కల్పించే ప్రాజెక్టులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 99 గిగావాట్ల సామర్థ్యంతో కూడిన సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు తీసుకొచ్చింది. 1.089 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సాధించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో రాష్ట్రంలో పీఎం సూర్యఘర్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారు. 2029 నాటికి 40వేల విద్యుత్ కనెక్షన్లు లక్ష్యంగా పని చేస్తోంది. ప్రస్తుతం దేశంలో ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే వారి పరంగా చూస్తే మొదటి స్థానంలో నిలిచింది. ఎస్సీ, ఎస్టీలకు 2KV ఉచిత సోలార్ రూఫ్ టాప్‌లు, బీసీ వర్గాలకు రూ.98వేలు, ఓసీ వర్గాలకు రూ.78వేల రాయితీతో 3KV సోలార్ రూఫ్ టాప్‌లు అందిస్తూ దేశంలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారు. అలానే పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ పవర్ ద్వారా సుమారు మూడు లక్షల వ్యవసాయ పంపుసెట్ల ఏర్పాటు చేస్తున్నారు. ఈ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 6.5 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.

## జగన్ రెడ్డి విధ్వంసంతో విద్యుత్ రంగంలో నష్టాలు

జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనాకాలంలో అనేక రంగాలతో పాటు విద్యుత్ రంగం తీవ్ర సంక్షోభంలో పడింది. వినియోగదారులపై 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సుమారు రూ.32వేల కోట్ల భారం వేశారు. పోలవరం హైడ్రో విద్యుత్ ప్రాజెక్టును గాలికి వదిలేయడంతో అదనంగా రావాల్సిన 940 మెగావాట్ల విద్యుత్ రాకుండా పోయింది. అలాగే కమీషన్లకు కక్కుర్తిపడి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి ఆ భారాన్నీ పేదల నెత్తిన వేశారు.




| | | |
|---|---|---|
| 1. | వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం | రూ.32,166 కోట్లు |
| 2. | విద్యుత్ సంస్థలపై అప్పులు | రూ.49,596 కోట్లు |
| 3. | వీటీపీఎస్, కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్ జాప్యంతో | రూ.12,818 కోట్లు |
| 4. | పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్లాజెక్టు జాప్యం | రూ. 4,737 కోట్లు |
| 5. | స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లతో నష్టం | రూ. 2,691 కోట్లు |
| 6. | ఏడాదికి 7వేల మెగావాట్ల సోలార్ పవర్ సెకి నష్టం | రూ. 3,850 కోట్లు |
| 7. | అప్పులపై వడ్డీ భారం | రూ.10,892 కోట్లు |
| 8. | ఏపీ డిస్కంలు, ఏపీపీడీసీఎల్ నిర్వహణ వైఫల్యం నష్టం | రూ. 9,618 కోట్లు |
| 9. | జెన్‌కో ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వల్ల జరిగిన నష్టం | రూ. 3,135 కోట్లు |
| | మొత్తం | రూ. 1,29,503 కోట్లు |




**ఆంధ్రప్రదేశ్ చేనేత రంగం కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు... అది మన సంస్కృతికి ప్రతీక, సంప్రదాయానికి చిరునామా, లక్షలాది కుటుంబాల జీవనాధారం. కాలానుగుణంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న ఈ రంగానికి పూర్వవైభవం తీసుకురావాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో సమగ్ర కార్యాచరణ అమలు చేసింది. సంక్షేమం, ఉపాధి, మార్కెటింగ్, ఆధునికీకరణ, పెట్టుబడులు, సాంకేతికత, ఎగుమతులు... ఇలా ప్రతి అంశంలోనూ చేనేత రంగాన్ని బలోపేతం చేస్తూ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.**



## మగ్గానికి మహర్దశ

# నేతన్నకు రాజయోగం

### కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేనేత రంగానికి స్వర్ణయుగం

#### చేనేతకు పునరుజ్జీవం...
#### అభివృద్ధికి కొత్త దిశ

తెలుగుదేశం పార్టీ హయాంలోనే చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. అన్న ఎన్టీఆర్ ఇచ్చిన "కూడు-గూడు- గుడ్డ" నినాదం చేనేత వస్త్రాలకు కొత్త గౌరవాన్ని తీసుకొచ్చింది. అదే స్ఫూర్తితో నేడు కూటమి ప్రభుత్వం చేనేత కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే కాకుండా యువత కూడా ఈ రంగం వైపు ఆకర్షితులయ్యేలా ప్రణాళికలు రూపొందించింది. చేనేత కుటుంబాలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించడం, మార్కెట్ అవకాశాలు పెంచడం, ఆదాయం రెట్టింపు చేయడం, అంతర్జాతీయ మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్ చేనేతకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

#### టెక్స్‌టైల్స్ పాలసీతో భారీ పెట్టుబడులు-లక్షల ఉద్యోగాలకు బాట

రాష్ట్రంలో టెక్స్‌టైల్స్ రంగాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి "ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్, అప్పారెల్ అండ్ గార్మెంట్స్ పాలసీ 2024-29" తీసుకొచ్చారు. దీనిద్వారా రూ.10వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం, రెండు లక్షలకుపైగా ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది. విశాఖలో జరిగిన సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో రూ.4,270 కోట్ల పెట్టుబడులతో ఐదు ప్రధాన ఒప్పందాలు కుదిరాయి. ఇన్ఫినిటెడ్ ఫైబర్, ఎంఏఎఫ్ క్లాతింగ్, వమనీ ఓవర్సీస్, ఆదిత్య టెక్స్‌టైల్ పార్క్, బీక్యూబ్ గార్మెంట్స్ వంటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. భూ కేటాయింపులు, అనుమతి ప్రక్రియలు వేగవంతమవుతుండగా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో వేలాది ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.

#### నేతన్నలకు సంక్షేమం
#### పెన్షన్ నుంచి ఉచిత విద్యుత్ వరకు

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 93వేల మంది నేతన్నలకు 50ఏళ్లకే పెన్షన్ అందజేస్తూ, పెన్షన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి రూ.4 వేలకు పెంచింది. థ్రిఫ్ట్ పథకం కోసం ప్రతి బడ్జెట్‌లో రూ.5 కోట్లు కేటాయిస్తూ నేతన్నల భవిష్యత్ భద్రతకు అండగా నిలిచింది. చేనేత కుటుంబాలకు పెద్ద ఉపశమనం కలిగించేలా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసింది. 50,565 కుటుంబాలకు మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీని ద్వారా ఒక్కో మగ్గం కుటుంబానికి సంవత్సరానికి రూ.8,640 వరకు, మరమగ్గం కుటుంబానికి రూ.21,600 వరకు లబ్ధి చేకూరుతోంది. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.150కోట్లు వెచ్చిస్తోంది.

#### ముడి సరుకుపై భారం తగ్గింపు

చేనేత ఉత్పత్తిలో ప్రధాన వ్యయం నూలుదే. ఈ భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వ రా మెటీరియల్ సప్లై స్కీమ్ ద్వారా 15 శాతం సబ్సిడీతో నూలును అందిస్తోంది. 2024-25లో 90 సంఘాలకు రూ.71.21 కోట్ల విలువైన నూలు సరఫరా చేయగా 2025-26లో 109 సంఘాలకు రూ.175.20 కోట్ల విలువైన నూలు అందించింది. తద్వారా ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గించింది.

#### నేతన్నల ఆదాయం పెంచే చర్యలు

చేనేత కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా బ్లీచింగ్, డైయింగ్ ఛార్జీలను పెంచారు. బెడ్‌షీట్లు, టవల్స్ నేసే నేతన్నల వేతనాలను కూడా గణనీయంగా పెంచి ఆదాయాన్ని మెరుగుపరిచారు. 90శాతం సబ్సిడీపై మగ్గం పనిముట్లు అందజేయడం, చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం, 7వేల మందికి రూ.65.35 కోట్ల ముద్ర రుణాలు అందించడం ద్వారా ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

#### క్యూఆర్ కోడ్‌తో ప్రపంచ మార్కెట్‌కు చేనేత

ఆంధ్రప్రదేశ్ చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ప్రతి వస్త్రానికీ క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. దీనిద్వారా వస్త్రాన్ని ఎవరు నేసారు, ఏ ప్రాంతానికి చెందినది, ఎలా తయారైంది అనే పూర్తి సమాచారం వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది. నకిలీ వస్త్రాలకు అడ్డుకట్ట పడటంతో పాటు అసలైన నేతన్న శ్రమకు సరైన గుర్తింపు లభిస్తోంది.

#### మహిళా నేత కార్మికులకు ప్రత్యేక ప్రోత్సాహం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 135 మహిళా స్వయం సహాయక సంఘాలకు ఒక్కో సంఘానికి రూ.10వేల విలువైన యార్న్ అందజేసి మహిళా నేత కార్మికులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించింది.

#### క్లస్టర్లు-మెగా క్లస్టర్లతో కొత్త ఉపాధి

చేనేత రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా చిన్న, పెద్ద క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. రూ.10.44 కోట్లతో 10 హ్యాండ్లూమ్ క్లస్టర్లు, ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా చేనేత క్లస్టర్, మంగళగిరి, పిఠాపురంల్లో హ్యాండ్లూమ్ పార్కులు ఏర్పాటవుతున్నాయి. శాఖమూరు, అమరావతిలో హ్యాండ్లూమ్, హస్తకళల మ్యూజియాలు, విశాఖలో రూ.172 కోట్లతో పీఎం ఏక్తా మాల్ నిర్మాణం, ఉప్పాడ, మంగళగిరి అభివృద్ధి ప్రాజెక్టులు రాష్ట్ర చేనేతకు కొత్త గుర్తింపు



తీసుకురానున్నాయి.

#### ఆప్కోకి కొత్త ఊపిరి

ఆప్కో సంస్థను పూర్తిగా ఆధునికీకరిస్తూ డిజిటలైజేషన్, కంప్యూటరీకరణ, డిజిటల్ చెల్లింపులు, కొత్త స్టాక్ నిర్వహణ వంటి అనేక సంస్కరణలు చేపట్టారు. గత 24 నెలల్లో ఆప్కో ద్వారా రూ.190 కోట్ల అమ్మకాలు నమోదు కావడం విశేషం. కొత్తగా పుట్టపర్తి, ఎమ్మిగనూరు, ప్రొద్దుటూరు, టెక్కలి, అనకాపల్లి ప్రాంతాల్లో షోరూమ్‌లు ప్రారంభించారు. చందనం బెడ్‌షీట్లు, ఉప్పాడ చీరలు, కొత్త డిజైన్లతో విక్రయాలను మరింత పెంచుతున్నారు. డిజిటలైజేషన్‌లో విశిష్ట ప్రతిభకు గాను 2025 స్కోచ్ అవార్డు లభించడం మరో మైలురాయి.

#### ఈ-కామర్స్ ద్వారా ప్రపంచ మార్కెట్‌లోకి చేనేత

ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ-కామర్స్ వేదికల ద్వారా 6,770 చేనేత ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్నారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల ఇళ్లకే నేరుగా డెలివరీ చేసే విధానాన్ని అమలు చేస్తున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఎగ్జిబిషన్లు, చేనేత బజార్లు నిర్వహించి రూ.20 కోట్లకు పైగా అమ్మకాలు సాధించారు.

#### హస్తకళలకు ప్రపంచ గుర్తింపు

హస్తకళాకారుల అభివృద్ధికి కూడా ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇచ్చింది. రాష్ట్రంలోని 2.05 లక్షల హస్తకళాకారులను గుర్తించి 45 హస్తకళ క్లస్టర్ల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. లేపాక్షి షోరూమ్‌ల ఆధునికీకరణ, రాజమండ్రి విమానాశ్రయంలో కొత్త షోరూమ్, వాట్సాప్, ఆన్‌లైన్ విక్రయాల ద్వారా మార్కెట్ విస్తరణ చేపట్టింది. 2024-25లో రూ.56.47 కోట్ల అమ్మకాలు జరగ్గా 2025-26లో రూ.60.78 కోట్ల అమ్మకాలు నమోదయ్యాయి. 11 హస్తకళలకు జీఐ ట్యాగ్, నాలుగు కళారూపాలకు జాతీయ ODOP అవార్డులు, బొబ్బిలి వీణకు బంగారు పతకం, ఏటికొప్పాక బొమ్మలకు రజత పతకం లభించడం రాష్ట్రానికి గర్వకారణం.

#### ఖాదీ-గ్రామీణ పరిశ్రమలకు ఊతం

PMEGP ద్వారా 2024-25లో 974 ప్రాజెక్టులకు రూ.38.51 కోట్ల మార్జిన్ మనీ అందించి 10,714 మందికి ఉపాధి కల్పించారు. 2025-26లో 2,319 ప్రాజెక్టులకు రూ.70.15 కోట్ల ఆర్థిక సహాయం అందించి 25,509 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, కాగితం, కొవ్వొత్తుల తయారీ వంటి కోర్సుల్లో వందలాది మంది యువత, మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధికి మార్గం సుగమం చేశారు.

#### నేతన్న భరోసాతో భవిష్యత్‌కు మరింత భరోసా

త్వరలో "నేతన్న భరోసా" పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. చేనేత కుటుంబాలకు యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకురావడం, ఆరోగ్య రక్షణ కల్పించడం, స్థిరమైన ఆదాయం అందించడం, మార్కెట్ విస్తరణ, సాంకేతిక ఆధునికీకరణ వంటి అంశాలతో చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

గత రెండేళ్లలో చేనేత, జౌళి రంగంలో అమలుచేసిన కార్యక్రమాలు కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాలేదు. నేతన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, మార్కెట్‌ను విస్తరించడం, డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచ వినియోగదారులకు చేరువ చేయడం, భారీ పెట్టుబడులను ఆకర్షించడం, కొత్త ఉద్యోగాలను సృష్టించడం వంటి ప్రతి అంశంలోనూ ప్రభుత్వం స్పష్టమైన ఫలితాలను సాధించింది.

చేనేతను కాపాడటం మాత్రమే కాదు... చేనేతకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడం, నేతన్న కుటుంబాలను గౌరవప్రదమైన జీవనానికి చేర్చడం, ఈ రంగాన్ని భవిష్యత్ తరాలకు ఆకర్షణీయమైన ఉపాధి రంగంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ సంకల్పం. ఈ రెండేళ్ల ప్రయాణం ఆ దిశగా బలమైన పునాది వేసిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు



## విశాఖలో ఘనంగా మెగా పేరెంట్స్ సమావేశాలు.. పాల్గొన్న ప్రభుత్వ విప్ వేపాడ



విశాఖపట్నం (చైతన్యరథం): శాసన మండలి ప్రభుత్వ విప్, వేపాడ చిరంజీవిరావు విశాఖలోని శ్రీకృష్ణాపురం – డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో, చిన వాల్తేరు కె.డి.పి.ఎం. హైస్కూల్‌లో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి ఘనంగా నిర్వహించిన Mega PTM 4.0 సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు; ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులే దేశ సంపద భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత పెంపొందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో శ్రమించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## విద్యార్థుల ఉన్నత భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం... తల్లికి వందనంతో ప్రతి తల్లికి భరోసా

● ఉపాధ్యాయుల (4.0) సమావేశంలో ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆముదాలవలస (చైతన్యరథం): నియోజకవర్గంలోని సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస గ్రామంలో ఉన్న బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన మెగా తల్లిదండ్రులు– ఉపాధ్యాయుల (4.0) సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ఆముదాలవలస గౌరవ శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే తిలకించి వారిని అభినందించారు. సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే కూన రవికుమార్, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా 'తల్లికి వందనం' పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయడం వల్ల పిల్లల చదువుకు అవసరమైన ఖర్చులను సులభంగా భరించే అవకాశం కలుగుతోందని చెప్పారు. విద్యను కొనసాగించే విషయంలో ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకుండా ఉండేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని వివరించారు. తల్లికి వందనం పథకం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ప్రతి కుటుంబంలో విద్య పట్ల బాధ్యతను పెంపొందించే గొప్ప కార్యక్రమమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, చదువులో రాణించేందుకు తల్లిదండ్రులు మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే తొలి గురువులు తల్లిదండ్రులేనని, ఉపాధ్యాయులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ వారి అభ్యాస పురోగతిని తెలుసుకోవాలని కోరారు.

## విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం: ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. చందర్లపాడు మండలంలోని 1 SVKM జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్–మెగా టీచర్ 4.0 సమావేశంలో విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మొక్క నాటి, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఒక మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని, చిన్ననాటి నుంచే మొక్కల పెంపకం మరియు ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికి మంత్రి లోకేష్ కృషి ఎనలేనిది

● మెగా పీటీఎంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ బడులకు స్వర్ణయుగం లాంటిదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంత్రి లోకేష్ నాయకత్వంలో విద్యావ్యవస్థలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. గుడివాడ పట్టణంలోని ఏకేటీపి బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్–టీచర్ మీట్ (PTM )4.0 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్డీవో బాలసుబ్రమణ్యం, టూ టౌన్ సీఐ హానిష్, విద్యార్థినిల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే రాము మరియు అధికార ప్రముఖులకు విద్యార్థినీలు, ఎన్సిసి విద్యార్థులు స్వాగతం పలికారు. పాఠశాల గేటు వద్ద నుండే "హాయ్ పిల్లలు" అంటూ విద్యార్థినీలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యే, పాఠశాల ప్రాంగణంలోని మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సమావేశం జరుగుతున్నంతసేపు విద్యార్థినీలలో ఉత్సాహాన్ని నింపేలా ఎమ్మెల్యే రాము మాట్లాడారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను స్టేజ్ పైకి పిలిచి బహుమతులు అందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే రాము సోదరీమణి, పాఠశాల పూర్వ విద్యార్థిని చేకూరు రజని ప్రియ పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయల ఆర్థిక విరాళం ప్రకటించారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

అమృతలూరు (చైతన్యరథం): ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలను సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆదేశించారు. శుక్రవారం చుండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వయంగా స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య

● గోపాలపట్నం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మెగా పీటీఎం... ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు



గోపాలపట్నం (చైతన్యరథం): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు, పూర్వ విద్యార్థి, ప్రభుత్వ విప్ గణబాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శన స్టాళ్లను ఎమ్మెల్యే సందర్శించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న 'స్టూడెంట్స్ కిట్'ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రోత్సహించే 'లీప్ యాప్' పనితీరును, దాని ద్వారా విద్యార్థులకు చేకూరే ప్రయోజనాలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నూతన పాఠ్యపుస్తకాలపై ముద్రించిన క్యూఆర్‌కోడ్‌లను తన మొబైల్ ద్వారా స్కాన్ చేసి, డిజిటల్ కంటెంట్ విద్యార్థులకు ఎంత సులభంగా అందుబాటులో ఉందో ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలకు విచ్చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో ఎమ్మెల్యే గణబాబు ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

**పాజిటివ్ పేరెంటింగ్:** తల్లిదండ్రులు పిల్లలతో ఎల్లప్పుడూ ప్రోత్సాహకరంగా మాట్లాడాలని, మార్కులు తక్కువ వచ్చినా వారిపై ఒత్తిడి పెంచకూడదని హితవు పలికారు. పిల్లల ఎదుట తల్లిదండ్రులు గొడవలు పడకుండా, ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని కోరారు.

**మొబైల్ స్క్రీనింగ్ టైమ్ తగ్గించాలి:** నేటి రోజుల్లో మొబైల్ వాడకం సహజమైనప్పటికీ, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఒకేసారి ఫోన్లను దూరం చేయకుండా, రోజుకు 10–15 నిమిషాల కంటే ఎక్కువ స్క్రీన్ టైమ్ ఉండకుండా తల్లిదండ్రులు నియంత్రించాలని, టైమింగ్స్ అలవాటు చేయాలని సూచించారు.

**నాణ్యమైన 'ముస్తాబ్' కిట్లు:** కూటమి ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చర్చించి మరీ నాణ్యమైన బ్యాగులు, షూస్, సాక్స్, యూనిఫామ్‌లతో కూడిన కిట్లను అందజేస్తున్నామని, పిల్లలలో పరిశుభ్రత, క్రమశిక్షణ పెంచేలా 'ముస్తాబ్' కార్యక్రమం ద్వారా చేతులు కడుక్కోవడం, తల దువ్వుకోవడం వంటి మంచి అలవాట్లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

**టీచర్లకు సూచనలు:** ఉపాధ్యాయులు కేవలం సబ్జెక్టులే కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నిక్స్ నేర్చుకుంటూ పిల్లల బలాలు, బలహీనతలను గుర్తించి బోధించాలని కోరారు.

**విద్యార్థులకు పిలుపు:** ప్రతి విద్యార్థి నిరంతర అభ్యాసకుడిగా మారాలని, ప్రతిరోజూ బడిలో ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుని ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులతో పంచుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే వెలగపూడి



విశాఖపట్నం (చైతన్యరథం): తోట గురువు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు. అరిలోవ సి.ఐ శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుర్గాభవాని, నాయకులు మద్దిల రాజశేఖర్, గాడు అప్పలనాయుడు, గాడు సత్యంతో పాటు స్థానిక నాయకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, భవిష్యత్తు గురించి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే వెలగపూడి



నరసన్నపేట (చైతన్యరథం): విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యమే ప్రధాన పునాది అని, వారి కలలకు సహకార వేదికగా 'మెగా పేరెంట్––టీచర్స్ మీటింగ్ (P-TM) 4.0' నిలుస్తుందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గ అర్చన పేర్కొన్నారు. నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించిన 'మెగా పేరెంట్–టీచర్స్ మీటింగ్ 4.0' కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి మాట్లాడుతూ... కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా విలువలతో కూడిన నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థికీ అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

**●తల్లికి వందనం అమలు చేయడం విద్యార్థులకు ఓ వరం**

**●మాట తప్పని మడమ తిప్పని ఏకైక నాయకుడు చంద్రబాబు**

**●మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ మండలం సాటిలైట్ సిటీ గ్రామంలో హై స్కూల్ మరియు కోటిపల్లి బస్టాండ్ వద్ద గల జూనియర్ కాలేజ్ లలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గోరంట్ల హాజరయ్యారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం అమ్మబడి పేరుతో ఒక బిడ్డకు మాత్రమే 13000 వేసిందని, మూడు సంవత్సరాలు మాత్రమే వేసి రెండు సంవత్సరాలు వేయకుండా ప్రజలకు పంగనామం పెట్టారని ఎద్దేవా చేశారు. ఈరోజు మన కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం విద్యార్థులకు ఓ వరం లాంటిదని, ఇంటిలో ఒకరు, ఇద్దరు, ముగ్గురు, నలుగురు పిల్లలు ఉన్నా సరే ప్రతి ఒక్కరికి 13 వేల రూపాయల చొప్పున తల్లుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని, మిగతా రెండు వేలను స్కూలును అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తుందని అన్నారు. రూరల్ నియోజకవర్గానికి సంబంధించి రూరల్ మండలంలో 23144 మంది విద్యార్థులకు, కడియం మండలంలో 11518 మంది విద్యార్థులకు, వార్డులలో 4527 మంది విద్యార్థులకు మొత్తం కలిపి 39189 మంది విద్యార్థులకు సుమారు 51 కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేశామని, జూనియర్ కాలేజీలకు సంబంధించి కోటిపల్లి బస్టాండ్ ధవలేశ్వరం జూనియర్ కాలేజీల 1824 మంది విద్యార్థులకు సుమారు 2.38 కోట్ల రూపాయలను తల్లుల ఖాతాలోకి జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఆధునిక మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని, తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. పిల్లల విద్యాభ్యాసంపై తల్లిదండ్రులు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులతో తరచూ సంప్రదిస్తూ వారి పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే మా లక్ష్యం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని స్థాయికి అభివృద్ధి చేస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక ఎస్‌కేవీటీ ఇంగ్లీషు మీడియం స్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ (PTM)-4.0 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ పేపర్ మిల్స్ సి ఎస్ ఆర్ నిధులు రూ.34 లక్షలతో నిర్మించి ఆధునికరించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వేసే బలమైన పునాదులే భవిష్యత్తును నిర్ణయిస్తాయని అన్నారు. ఈ స్కూల్ నుంచి చదివిన పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉండి ఈ విద్యాసంస్థ పేరు గర్వంగా చెబుతున్నారని, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ 'తల్లికి వందనం' పథకం ద్వారా ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. రాజమహేంద్రవరం నియోజకవర్గంలో 34,040 మంది తల్లులకు చెందిన 45,716 మంది విద్యార్థులకు రూ.60 కోట్ల మేర తల్లికి వందనం నిధులు జమ చేశామని వెల్లడించారు. ఇంకా కొందరి ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల నియామకాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకపోవడంతో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం గత ఏడాది 18 వేల మంది ఉపాధ్యాయులను డీఎస్సీ ద్వారా నియమించగా, ఈ ఏడాది కూడా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల కొరతను పూర్తిగా నివారించనున్నట్లు తెలిపారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం



ఏలూరు (చైతన్యరథం): దశలవారీగా ప్రజా అవసరాలు తీర్చేందుకు ప్రణాళికాయుతంగా ముందుకెళ్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల తమకు ఉన్న నిబద్ధతకు అనేక నిదర్శనాలు ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల నుండి టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను సావధానంగా తెలుసుకున్నారు. ప్రధానంగా పలువురు తమకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరగా,,, ఇంకొందరు తమకు పెన్షన్లు మంజూరు చేయాలంటూ విన్నవించారు. వాటన్నింటిని క్షుణ్ణంగా తెలుసుకున్న ఎమ్మెల్యే బడేటి చంటి ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే గతంలో తమకు ఉన్న అవసరాలను కోరుతూ అర్జీలు సమర్పించిన ఇద్దరికి వినికిడి యంత్రాలను, ఒకరికి ట్రైసైకిల్‌ను, మరొకరికి వీల్‌చైర్‌ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే,,, వారిలో భరోసా నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... ప్రజాదర్బార్ కార్యక్రమంతో పాటూ నిత్యం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి విచ్చేసి వినతులు అందించిన వారి అవసరాలను, కష్టాలను తెలుసుకుని వాటిని నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నామన్నారు. గతంలో ఇళ్ళ మంజూరు నిమిత్తం 35వేల రూపాయలు చెల్లించిన వారిలో ఇంకా 4వందల మందికి తిరిగి ఆ మొత్తాలను జమ చేయాల్సి ఉందన్నారు. టెక్నికల్ ఇబ్బందులు కారణంగా అవి పెండింగ్‌లో ఉన్నాయని, త్వరలోనే వారికి కూడా ఆ మొత్తాలను చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# గోపాలపురంలో మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ 4.0

**● విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది... తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమన్వయమే విజయానికి మార్గం!**



గోపాలపురం (చైతన్యరథం): మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో భాగంగా గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో పనిచేయడం అత్యంత కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆధునిక మౌలిక వసతులు, సాంకేతిక ఆధారిత బోధన, విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకెళ్లే ఎన్నో సంస్కరణలను విజయవంతంగా అమలు చేస్తోందని కొనియాడారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఆదర్శంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

# ప్రతీ విద్యార్థిని ఉన్నత చదువుల దిశగా నడిపించే బాధ్యత ప్రభుత్వానిది



జగ్గంపేట (చైతన్యరథం): హైస్కూల్‌లోను రామవరం స్కూల్ వద్ద జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌కు కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి విద్యార్థిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో చదువుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో విద్యార్థుల నైపుణ్యం, సృజనాత్మకత పెంచేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థలో సమూల మార్పులు వచ్చాయని, అందులో భాగంగానే మెగా పీటీఎం 2.0 ని పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని నవీన్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల నుంచి జూనియర్ కళాశాల వరకు ప్రతి చోటా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం కోసమే ఈ మీటింగ్ లని అన్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, సీఏ తిరుపతిరావు, ప్రిన్సిపల్ రంగారావు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి

**● సత్తెనపల్లిలో ఘనంగా మెగా పీటీఎం... పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా**



సత్తెనపల్లి (చైతన్యరథం): పట్టణం సుగాలి హై స్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన నూతన తరగతి గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున విద్యార్థులు హాజరైయ్యారు. ఆత్మరక్షణపై విద్యార్థులు చేపట్టిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... మధ్యాహ్నం భోజనం నుంచి స్టూడెంట్స్ కిడ్స్ వరకు నాణ్యత పెంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో ప్రభుత్వం అందిస్తుందని, గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా విద్యార్థులకు ఇచ్చే కిట్లపై పార్టీ రంగులు చిహ్నాలు ఫోటోలు లేకుండా అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం విద్య వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, విద్యాశాఖలో అమలు చేస్తున్న వివిధ సంస్కరణలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా వివరించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలతో బలహీనపడిన విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, పాఠశాలలను విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మొదటి మెట్టుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు 'ఒక క్లాసుకు ఒక టీచర్' విధానంలో 9,600 మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటయ్యాయి. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా విద్యా రంగాన్ని ఆధునికంగా మార్చుతూ, యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతిలో కేంద్ర ప్రభుత్వ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**• కేంద్ర ప్రభుత్వ అధికారులకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచన**



గుంటూరు (చైతన్యరథం): కేంద్ర కమ్యూనికేషన్స్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని గుంటూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో కేంద్ర ప్రజా నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ సి.ఎన్. సురేష్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతిలో పైప్‌లైన్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ నిర్మాణ పనుల పురోగతి, టెండర్ల ప్రక్రియ, నిర్మాణ పనుల కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అమరావతిలో నిర్మించనున్న సెంట్రల్ గవర్నమెంట్ జనరల్ పూల్ ఆఫీస్ అకామిడేషన్ (CGGPOA) ప్రాజెక్టుకు రూ.1,299.08 కోట్ల అంచనా వ్యయంతో రాయపూడి గ్రామంలో 5.53 ఎకరాల విస్తీర్ణంలో 2,16,032 చదరపు మీటర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను సెప్టెంబర్ మొదటి వారంలో పిలవనున్నట్లు వెల్లడించారు. ఇందులో G+13 అంతస్తులతో ఒక బ్లాక్, G+10 అంతస్తులతో మరో బ్లాక్ నిర్మించనుండగా, సుమారు 8,000 మంది అధికారులు, ఉద్యోగులకు అవసరమైన కార్యాలయ వసతులు కల్పించనున్నారు. అదేవిధంగా జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామిడేషన్ (GPRA) ప్రాజెక్టుకు రూ.1,234.91 కోట్ల అంచనా వ్యయంతో ఐనవోలు గ్రామంలో 17 ఎకరాల విస్తీర్ణంలో 2,90,762 చదరపు మీటర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను ఆగస్టు మొదటి వారంలో పిలవనున్నట్లు తెలిపారు. ఇందులో రెండు బేస్‌మెంట్‌లతో 11 టవర్లు, మొత్తం 1,504 నివాస గృహాలు నిర్మించనున్నారు. ఈ రెండు ప్రాజెక్టులను 2029 ఫిబ్రవరి నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ఈ భవనాలు GRIHA 4-స్టార్ గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించబడనున్నాయని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (IGNOU) భవన నిర్మాణం పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, కెనరా బ్యాంక్ భవనాలను 2028 జనవరి నాటికి, నాబార్డ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్మాణాలను త్వరలో ప్రారంభించి అదే గడువులో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కార్యాలయం, విదేశ్ భవన్ (ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం), న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ భవనాలను 2028 జూలై నాటికి సిద్ధం చేయనున్నట్లు వివరించారు.

# మాట నిలబెట్టుకున్న మన్నవ మోహన కృష్ణ

**•హైస్కూల్‌కు సొంత నిధులతో సీసీ కెమెరాల అందజేత**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరంలోని శ్రీమతి చేబ్రోలు మహాలక్ష్మి పుల్లయ్య హైస్కూల్లో నిర్వహించిన "మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (PTM-4.0)" కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో మన్నవ మోహనకృష్ణ ఇదే పాఠశాలను సందర్శించిన సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞప్తిని గుర్తుంచుకున్న మన్నవ మోహన కృష్ణ, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ మన్నవ మోహనకృష్ణ తన సొంత నిధులతో పాఠశాలకు సీసీ కెమెరాలను అందజేశారు. విద్యార్థుల భద్రత, పాఠశాల ఆస్తుల సంరక్షణ, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం కోసం సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. అనంతరం జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్లో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో వినూత్న సంస్కరణలు అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తున్నారని అన్నారు. మెగా పీటీఎం, 'తల్లికి వందనం', ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ విద్య, నాణ్యమైన బోధన వంటి కార్యక్రమాల ద్వారా ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కొనియాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన మెగా పీటీఎం విద్యా రంగంలో సానుకూల మార్పులకు నాంది పలుకుతోందని మన్నవ మోహన కృష్ణ పేర్కొన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం.. కార్యకర్తలే టీడీపీకి వెన్నెముక

**•మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు**



విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మైలవరం శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం, వెన్నెముక అని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. రానున్న పార్టీ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని, గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ఇంటింటికీ వివరించాలని, పార్టీ పట్ల ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉండి ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారంపై నాయకులు చర్చించారు.

# మంచి చేయడానికి దేశం, భాషతో పనిలేదని నిరూపించిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ : ఎమ్మెల్యే దేవినేని ఉమా



గొల్లపూడి (చైతన్యరథం): బ్రిటిష్ దేశస్థుడైనా భారతదేశ జలవనరుల అభివృద్ధికి కృషి చేసి, మంచి చేయడానికి దేశం, భాషతో పనిలేదని చాటి చెప్పిన మహనీయుడు సర్ ఆర్థర్ థామస్ కాటన్ సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరచిపోరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కాటన్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం గొల్లపూడిలోని తన కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... బ్రిటిష్ దేశస్థుడైనా తెలుగు రైతాంగానికి చేసిన సేవలతో సర్ ఆర్థర్ కాటన్ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా విగ్రహాలు నెలకొల్పడంతో పాటు పండుగల సందర్భంగా సైతం ప్రజలు ఆయనను స్మరించుకోవడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఆనకట్ట నిర్మించి లక్షలాది ఎకరాల భూమిని సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ అని కొనియాడారు. భారతదేశంలోని నదీజలాలను సద్వినియోగం చేసేందుకు అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, గోదావరి, కృష్ణా నదులపై ఆనకట్టల నిర్మాణంతో కృష్ణా--గోదావరి డెల్టాలను దేశానికే ధాన్యాగారాలుగా మార్చిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన దూరదృష్టి, ఇంజినీరింగ్ నైపుణ్యం ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలబెట్టిందన్నారు. దేశ జలవనరుల అభివృద్ధిలో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య, డాక్టర్ కె.ఎల్. రావు, శివరామకృష్ణయ్య వంటి మహనీయుల సేవలు కూడా చిరస్మరణీయమని దేవినేని ఉమా అన్నారు.

# నీటి కొరతను అధిగమించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

**•సజావుగా, సక్రమంగా, సకాలంలో తాగునీటి సరఫరా కొనసాగాలి**

**•చెరువుల్లో నీటి నిల్వలపై అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి**

**• టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే నీటికొరతను అధిగమించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎక్కడా ఎలాంటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని ప్రధాన చెరువుల్లో నీటి నిల్వలు తగ్గకుండా చూసుకోవాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి.. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కార నిమిత్తం సంబంధిత విభాగాల అధికారులకు పలు సూచనలు చేశారు. పట్టణ శివారు ప్రాంతాలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, అన్ని ప్రాంతాలకు సక్రమంగా, సకాలంలో నీరందించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రభుత్వం సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా ఇప్పటికే ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. ఆ క్రమంలోనే పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేసిందన్నారు. తాగునీటి సరఫరా విభాగం, జలవనరుల శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

**సీఎం.ఆర్.ఎఫ్, ఎల్.ఓ.సీల పంపిణీతో ప్రజారోగ్య రక్షణలో ప్రభుత్వం**

సీఎం.ఆర్.ఎఫ్ సాయానికి సంబంధించిన అర్జీలను పరిశీలించిన ప్రత్తిపాటి. అనారోగ్య సమస్యలతో బాధపడేవారిని ఆదుకోవడంలో కూటమిప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తోందన్నారు. గత ప్రభుత్వం సీఎం.ఆర్.ఎఫ్ సాయం పంపిణీనే నిలిపివేసి, పేద.. మధ్య తరగతి వర్గాల ప్రాణాలతో చెలగాటమాడిందన్నారు. కూటమి ప్రభుత్వం సీఎం.ఆర్.ఎఫ్, ఎల్.ఓ.సీల పంపిణీలో తర, తమ బేధాలు లేకుండా ప్రజారోగ్య రక్షణకే అధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# మహాకవి గుర్రం జాషువా ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి



గుంటూరు (చైతన్యరథం): నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల, మహాకవి గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా గుంటూరు నగరంపాలెంలోని స్టేట్ బ్యాంక్ ఎదుట ఉన్న గుర్రంజాషువా విగ్రహానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... సామాజిక సమానత్వం, మానవత్వం, ఆత్మగౌరవం కోసం తన కలంతో పోరాడిన మహోన్నత కవి గుర్రం జాషువా అని, కుల, మత వివక్షలకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచిన మహనీయుడిగా జాషువా తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప సాహితీవేత్త జాషువా అని, ఆయన రచనలు నేటికీ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సంక్షేమం

**రూ.143 కోట్లతో 700 హాస్టళ్లకి మరమ్మతులు చేశాం, తిరుపతి, విజయవాడ, విశాఖ స్టడీ సర్కిళ్లలో పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ జర్మనీలో ఉద్యోగ అవకాశాలు**

**రాష్ట్రంలో 3 ఐఐటీ, నీట్ జేఈఈ ఎక్సలెన్సీ సెంటర్లు ఏర్పాటు, మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



కొండపి (చైతన్యరథం): విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా మంచి క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకుని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టస్ డోలా బాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు. ప్రకాశం జిల్లా కొండపి మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల (బాలికల) పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినులతో నేరుగా ముచ్చటించి, వారికి అందుతున్న విద్య, నివాస వసతులు భోజనం గురించిన వివరాలను ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్లు 3 సెంటర్స్ ఆఫ్ ఎక్సెలెన్సీల ద్వారా నాణ్యమైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బయట ప్రైవేట్ సంస్థల్లో ఈ శిక్షణకు దాదాపు 3 లక్షల రూపాయల వరకు ఖర్చవుతుందని, అయితే ఆ భారమంతా ప్రభుత్వమే భరించి ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందిస్తోందని స్పష్టం చేశారు. గత ఏడాది తృటిలో ఐఐటీ, నీట్ సీట్లు మిస్సయిన 60 మంది విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో మరల లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఉన్నత చదువుల కోసం సెంట్రల్ యూనివర్సిటీ, గీతం, విజ్ఞాన్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని వెల్లడించారు. ఈ సంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యనందించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా టర్కీ టవళ్లను పంపిణీ చేశామని, త్వరలోనే బెడ్లు, చలికోట్లు కూడా అందజేస్తామని చెప్పారు. కొత్తగా 5వ తరగతిలో చేరిన 40 మంది విద్యార్థులకు వారి మునుపటి పాఠశాలల నుంచే రెండు జతల యూనిఫాంలు వెంటనే అందేలా ఐజూా మరియు స్కూల్ హెడ్మాస్టర్‌కు లేఖ రాసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విదేశీ ఉద్యోగావకాశాల గురించి మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు గత 9 నెలలుగా ఉచితంగా జర్మన్ భాషలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. దీని ద్వారా జర్మనీలో రూ. 3 లక్షల నెలవారీ వేతనంతో ఉద్యోగాలు కల్పిస్తున్నామని, ఈ సంవత్సరం నుండి ఇజ్రాయెల్ దేశానికి కూడా పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. నిరుద్యోగ యువతకు శిక్షణ నిచ్చేందుకు విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలలో అందుబాటులో ఉన్న ఏపీ స్టడీ సర్కిళ్లను విస్తరిస్తూ, కొత్తగా ఒంగోలు మరియు అమలాపురంలో కూడా ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఈ గురుకుల పాఠశాల నుండి జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్ పోటీలలో రాణించిన విద్యార్థులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వారికి ఇంకా మెరుగైన అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇప్పించడానికి అయ్యే ఖర్చును ప్రభుత్వం ద్వారా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు ఎంతో ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు.

## చెమర్చిన మంత్రి కళ్ళు ,,, చిన్నారిపై ఉప్పొంగిన వాత్సల్యం

పాఠశాల తనిఖీ సమయంలో 5వ తరగతి చదువుతున్న 'స్నేహిత' అనే విద్యార్థిని డల్ గా, దిగులుగా ఉండటాన్ని మంత్రి గమనించారు. ఆ చిన్నారి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించగా... పాఠశాలలో కొత్తగా చేరానని, ఈ రోజు నిర్వహించిన 'మెగా పేరెంట్ – టీచర్స్ మీటింగ్ (గ్రావీ)' కు తల్లిదండ్రులు వచ్చి వెళ్లడంతో వారి జ్ఞాపకాలతో దిగులు వచ్చిందని చెప్తూ ఆ చిన్నారి ఏడవడం ప్రారంభించింది. విద్యార్థిని బాధను చూసి చలించిపోయిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి , ఆ పాపను ఓదారుస్తూ పితృవాత్సల్యాన్ని చాటుకున్నారు. ఆ సమయంలో మంత్రిగారి కళ్ళు కూడా చెమ్మగిల్లాయి. మంత్రిగారిలోని ఈ మానవీయ కోణాన్ని, దయాగుణాన్ని చూసి అక్కడున్న ప్రజాప్రతినిధులు, అధికారులు "ఇంత మంచి మంత్రి లభించడం మన అందరి అదృష్టం" అని ప్రశంసించారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం..!

## ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్



సీతారామపురం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ సీతారామపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు శాతం, అభ్యాస నైపుణ్యాలు, పాఠశాలల్లో అందుతున్న మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, నాణ్యమైన విద్య అందించడంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో విద్యా రంగంలో సమగ్ర సంస్కరణలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అనే మూడు కీలక వ్యవస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ ఎంతో ఉపయోగకరమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ""తల్లికి వందనం"" పథకాన్ని రెండవ ఏడాదికీ విజయవంతంగా కొనసాగిస్తోందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ఈ పథకం ద్వారా ఒకే కుటుంబంలో చదువుకుంటున్న పిల్లలు ఎంతమంది ఉన్నా, ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని నేరుగా అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై విద్యా ఖర్చుల భారం తగ్గించడంతో పాటు, ప్రతి విద్యార్థి నిరంతరాయంగా చదువును కొనసాగించేలా ఈ పథకం ఎంతో దోహదపడుతోందని ఎమ్మెల్యే అన్నారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, పాఠశాల ఫీజులు, రవాణా, ఇతర విద్యా అవసరాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా ఒకే కుటుంబంలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు చదువుతున్న తల్లిదండ్రులకు ఇది గొప్ప ఊరటనిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేసే సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యారంగంలో ఇటువంటి ప్రజాహిత కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తోందని ఆయన వివరించారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల చదువుపై నిరంతర శ్రద్ధ చూపాలని, పాఠశాలలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, ఆధునిక బోధన విధానాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ద్వారా విద్యార్థులను పోటీతత్వ ప్రపంచానికి సిద్ధం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్థానిక సమాజం అందరూ భాగస్వాములైతేనే విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


**334 అంగన్వాడీ కేంద్రాలకు**

# ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ

దర్శి (చైతన్యరథం): స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద దర్శి నియోజకవర్గం లోని 334 అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లు ఫోర్ పీ సెట్లు అధునాతన వంట పరికరాలు దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు. సీడీపీవో పరిమళ, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, నియోజకవర్గం టీడీపీ పరిశీలకులు గంజాం రాఘవేంద్ర, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని అంగన్వాడీ కార్యకర్తలు, టీచర్లు వసతులు కల్పించి పనిభారం తగ్గిచ్చినందుకు కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఐటీ విద్యాశాఖ బదిలి నారా లోకేష్ బాబు గారికి, దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో పరిమళ, సూపర్వైజర్లుకె. అనురాధ, బి. సునీత, బి. ఇందిరా, నియోజకవర్గం లోని అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అలుపెరుగని ప్రజా నాయకుడు పముజులు



నెల్లూరు (చైతన్యరథం): ఉద్యమాలే ఊపిరిగా, పేద ప్రజలు హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన కామ్రేడ్ పముజుల దశరథరామయ్య మృతి తో ఒక ఉద్యమ నేతను కోల్పోయామని టీడీపీ నేత చేజెర్ల వెంకటేశ్వరరెడ్డి నివాళులర్పించారు. సీపీఐ పార్టీలో వివిధ హోదాల్లో పని చేసిన దశరథరామయ్య, సౌత్ మోపూరు సర్పంచిగా సుదీర్ఘ కాలం పనిచేశారని తెలిపారు. నెల్లూరు రూరల్ ఎంపీపీ గా పని చేశారని గుర్తు చేశారు. ఆయన ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తెచ్చారన్నారు. ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని,వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటూ వారి మృతికి సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులను ప్రగడ సానుభూతి తెలిపారు.

# ఇక అంతా ప్రజా క్షేత్రంలోనే ఉండాలి

## రెండేళ్ల సంక్షేమాభివృద్ధిని చాటి చెప్పాలి, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు



రాప్తాడు (చైతన్యరథం): రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శుక్రవారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ పరంగా చేపట్టవలసిన అంశాలపై చర్చించి, అవసరమైన తీర్మానాలు చేసి మై టీడీపీ యాప్ లో అప్లోడ్ చేశారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ పనులు, అలాగే పేరూరు పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువకు భూములిచ్చిన రైతులకు పరిహారం, రాప్తాడు సమీపంలో రేమాండ్స్ పరిశ్రమ, నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణం, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలు, హౌసింగ్ నిర్మాణంలో రాక్రీట్ సంస్థ అక్రమాలపై విచారణ వేగవంతం చేయడం, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాలలో సోలార్, పవన విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పే అంశం, దాదులూరు సమీపంలోని వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూముల్లో పరిశ్రమలు నెలకొల్పడం, రామగిరి బంగారు గనులను తెరిపించడం వంటివి ప్రధానంగా ఉన్నాయన్నారు. వీటితో గ్రామాల్లో చేపట్టాల్సిన అంశాల గురించి తీర్మాణాలు చేసి రాష్ట్ర పార్టీకి పంపినట్టు వివరించారు. అలాగే ఈనెల 27వ తేదీ నుంచి నిర్వహించే రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటి ప్రచార కార్యక్రమం గురించి ప్రదానంగా చర్చించారు. బూత్ లెవర్ ఏజెంట్లు, కార్యకర్తల దగ్గర నుంచి నా వరకు ప్రతి ఒక్కరూ 27వ తేది ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. ఉదయం 7:30గంటల నుంచి రాత్రి 9. 00గంటల వరకు రోజుకు 30కుటుంబాలను కలుసుకుని రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఇంటి సభ్యులకు కరపత్రాన్ని అందిస్తూ ఫోటో తీసి యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

### ప్రజా సమస్యల్ని సీరియస్‌గా తీసుకోండి

ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారితో ఓపిగ్గా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కారించాలని ఆమె అధికారులకు సూచించారు. మరికొన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కారమయ్యేలా చొరవ చూపాలన్నారు. అర్జీల్లో ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పింఛన్లు, విద్యుత్ తో పాటు పలు అంశాలు ఉన్నాయి. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని.. ఎక్కడైనా వాటి పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కూడా తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే సునీత వివరించారు.



పుట్టపర్తిలో దివ్యాంగులకు త్రై స్కూటీలు పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షుడు టీటీడీ బోర్డు మెంబెర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

# పీటీఎంలతో ప్రభుత్వ విద్యకు బలం

## తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి

కోవూరు (చైతన్యరథం): పట్టణంలోని టీఎన్సీ జూనియర్ కళాశాలలో, ఆ కళాశాల ప్రిన్సిపాల్ సికిందర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోవూరు మాజీ జెడ్పీటీసీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష బాధ్యతలు చేపట్టిన తరువాత, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలు బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను మన విద్యార్థులు అందిపుచ్చుకోవాలని, మన విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి నుంచి కూడా అనేక మార్పులు తెచ్చారన్నారు. గతంలో కేవలం ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ మీటింగులు మాత్రమే జరిగేవి.కానీ నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పేరెంట్స్,టీచర్స్ తో కలిపి మీటింగులు పెడుతున్నారని గుర్తు చేశారు. పేరెంట్స్ టీచర్లు కూర్చుని మాట్లాడటం వలన,ఆ పాఠశాలను ఏవిధంగా అభివృద్ధి చేయాలో అక్కడ చర్చిండం వలన ఈ పేరెంట్స్,టీచర్స్ మీటింగులు ప్రభుత్వ విద్యా సంస్థలు బలోపేతానికి దోహదపడుతున్నాయన్నారు. నారా లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరిగిందని వివరించారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటున్నా,వైసిపి ప్రభుత్వం ఒక్కరికే అమ్మవడి ఇస్తే, నేడు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటున్నా అందరికీ తల్లికి వందనం ఇచ్చారన్నారు. కోవూరు టి ఎన్ సి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సికిందర్, అదేవిధంగా ఇక్కడ పనిచేస్తున్న అధ్యాపకులు కృషితో ఈ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు.అందుకుగాను ప్రిన్సిపాల్ లెక్చరర్ల కు అభినందనలు తెలియచేస్తున్నాను.లి ఈ సమావేశంలో విద్యా కమిటి ఛైర్మెన్,పేరెంట్స్, లెక్చరర్ల తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంతా మల్లారెడ్డి, ఇంటూరి విజయ్,సాయి జయంత్ రెడ్డి,బీజేపీ నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# హెరిటేజ్‌పై అసత్య ప్రచారం ఆపాలి

## భూమన కరుణాకర్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ నరసింహ యాదవ్ హితవు



తిరుపతి (చైతన్యరథం): మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రభుత్వ భూముల వ్యవహారంపై సమాధానం చెప్పకుండా, రాజకీయ దురుద్దేశంతో హెరిటేజ్ సంస్థ పేరును వివాదంలోకి లాగడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. నరసింహ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు చట్టబద్ధంగా స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో అసలు అంశాన్ని పక్కదారి పట్టించేందుకే ఈ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గానీ, ఆయన కుటుంబ సభ్యులు గానీ ప్రభుత్వ భూములు ఆక్రమించారన్నా, ప్రభుత్వానికి నష్టం కలిగించారన్నా ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. అలాంటప్పుడు హెరిటేజ్ సంస్థపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పాలనలోనూ, చంద్రబాబు నాయుడు పాలనలోనూ రాజకీయ కక్షసాధింపులకు చోటులేదని, అయితే వైసీపీ పాలనలో ప్రత్యర్థులపై కక్షసాధింపు, బెదిరింపులు, దాడులు, అధికార దుర్వినియోగం ప్రజలు ప్రత్యక్షంగా చూశారని విమర్శించారు. వైసీపీ నాయకులు పదేపదే నిరాధార ఆరోపణలు చేసి ప్రజల్లో గందరగోళం సృష్టించడం మానుకోవాలని, ప్రభుత్వ నిర్ణయాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడం బాధ్యతాయుత రాజకీయాలకు విరుద్ధమన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి వెంటనే హెరిటేజ్ సంస్థకు, ముఖ్యమంత్రి కుటుంబానికి, రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.




# కార్పొరేట్లను మరిపిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు : ఐడీసీ డైరెక్టర్ అంకెం ప్రియదర్శిని

జీ కొండూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మెగా పెరెంట్స్ టీచర్స్ కార్యక్రమం శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల కేంద్రము లోని ఎస్.ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్ కుమార్, ఎమ్మార్వో రిబ్కా రాణి, గ్రామ పెద్దలు కాగితాల వెంకటేశ్వరరావుతో కలిసి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని పాలొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యత తీసుకున్న తర్వాత నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అనేక నిర్ణయాలు, విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలు అంటే చిన్న చూపు ఉండేదని కానీ నేడు ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని వివరించారు. పదవ తరగతి పలితాలు వస్తే తదుపరి రోజు గతంలో ప్రధాన దినపత్రికలో ప్రైవేటు పాఠశాలల యాడ్ లు ఉండేవని కానీ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సంబంధించిన యాడ్ రావడం జరిగిందని కొనియాడారు, విద్యార్థులంతా బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో ఉండి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

ప్రవాసాంధ్ర

NRI TDP

చైతన్యరథం



# అమెరికాలో తెలుగు కుర్రాడి ఘనత

## 'బాయ్స్ నేషన్' ఉపాధ్యక్షుడిగా క్రిష్ కొర్రపాటి ఎన్నిక

**వాషింగ్టన్ డి.సి.:** అమెరికా రాజకీయ రంగాన అత్యంత ప్రతిష్టాత్మకమైన నాయకత్వ శిక్షణా వేదికపై ఒక తెలుగు కుర్రాడు సరికొత్త చరిత్ర సృష్టించాడు. అగ్రరాజ్యం వాషింగ్టన్ డి.సి.లో అత్యంత కఠినమైన వడపోతతో నిర్వహించిన "అమెరికన్ లెజియన్ బాయ్స్ నేషన్" మాక్ పార్లమెంటరీ ఎన్నికల్లో తెలుగు తేజం క్రిష్ కొర్రపాటి ఉపాధ్యక్ష పదవి కైవసం చేసుకుని ప్రవాస భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ గర్వపడేలా చేశాడు. అమెరికాలోని 49 రాష్ట్రాలు, డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కేవలం 100 మంది హైస్కూల్ సీనియర్ విద్యార్థులను మాత్రమే ఈ బాయ్స్ నేషన్ కార్యక్రమానికి ఎంపిక చేస్తారు. ముందుగా రాష్ట్ర స్థాయి బాయ్స్ స్టేట్ పోటీల్లో సత్తా చాటిన వారు జాతీయ స్థాయికి అర్హత సాధిస్తారు. అలా ఎంపికైన యువత ఒక వారం పాటు అమెరికా సెనెట్ తరహాలో మాక్ సమావేశాలు నిర్వహించి చట్టాల రూపకల్పన, రాజకీయ చర్చల్లో పాల్గొంటారు.

ఈ మహాసభల్లో విద్యార్థులు నేషనలిస్ట్, ఫెడరలిస్ట్ అనే రెండు పార్టీలుగా విడిపోయి తమ వాక్చాతుర్యాన్ని, నాయకత్వ ప్రతిభను ప్రదర్శిస్తారు. ఈ క్రమంలో తోటి సెనేటర్లందరి మద్దతు కూడగట్టుకుంటూ నార్త్ కరోలినా తరపున ప్రాతినిధ్యం వహించిన క్రిష్ కొర్రపాటి బాయ్స్ నేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అర్కాన్సాస్‌కు చెందిన సాయర్ రే అధ్యక్షుడిగా ఎన్నికై నాయకత్వ బృందానికి సారథ్యం వహిస్తున్నారు.

అమెరికాలో స్థిరపడిన గుంటూరు జిల్లా పల్లపాడు గ్రామానికి చెందిన తెలుగు కుటుంబం నుంచి వచ్చిన క్రిష్ కొర్రపాటి అద్భుతమైన విజయాన్ని సాధించి యావత్ తెలుగువారందరికీ గర్వకారణంగా నిలిచాడు. డాక్టర్ మధు కొర్రపాటి–శిరీష దంపతుల మనవడైన క్రిష్... డాక్టర్ వినీత్–స్మిత కుమారుడు. అమెరికాలో ప్రతిష్టాత్మకమైన "బాయ్స్ నేషన్" ఉపాధ్యక్ష పదవిని కైవసం చేసుకుని తెలుగు వారి కీర్తిని అమెరికాలో రెపరెపలాడించాడు. ఈ అరుదైన విజయం ద్వారా క్రిష్ కొర్రపాటి క్యాపిటల్ హిల్‌లో ఫెడరల్ అధికారులను కలవడంతో పాటు దేశ అత్యున్నత వేదికలపై తన గళాన్ని వినిపించే అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నాడు. క్రిష్ కొర్రపాటి సాధించిన విజయం పట్ల క్రిష్ కుటుంబంతో పాటు వారి బంధువర్గం సంతోషంలో మునిగిపోయింది. క్రిష్ తల్లి స్మిత తల్లిదండ్రులు గులివెందుల రమణమూర్తి, హేమలత తమ మనవడి విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.







# ఒత్తిడిని జయిద్దామిలా...

## సోదాహరణంగా వివరించిన 'చేంజ్' సంస్థ వ్యవస్థాపకులు గోపాలన్

## టాంపా బేలో 'నాట్స్' ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు

**టాంపా (ఫ్లోరిడా):** అమెరికాలోని తెలుగు ప్రజల సంక్షేమం, ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) టాంపా బే విభాగం ఆధ్వర్యంలో "ఒత్తిడిని జయించడం ఎలా?" (Stress Management) అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. టాంపాలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగు వారి నుంచి విశేష స్పందన లభించింది. సరళమైన ఆచరణాత్మక చిట్కాలతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ప్రముఖ వక్త, 'చేంజ్' సంస్థ వ్యవస్థాపకులు కె.గోపాలన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విక్రమ్ నంధ్యాల సమన్వయకర్తగా వ్యవహరించిన కార్యక్రమంలో గోపాలన్... ఒత్తిడిని ముందస్తుగా ఎలా గుర్తించాలి, అది మన శారీరక, మానసిక ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది అనే అంశాలను సులువైన ఉదాహరణలతో వివరించారు. దైనందిన జీవితంలో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలను భూతద్దంలో చూడకుండా ప్రశాంతంగా ఎదుర్కొనేందుకు ఆయన పలు ఆచరణాత్మక చిట్కాలను పంచుకున్నారు. చదువుల్లో, కెరీర్ ప్రారంభ దశలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి ఈ సూచనలు ఎంతో ఉపయోగపడతాయని యువత హర్షం వ్యక్తం చేశారు. ఆఫీసు పని ఒత్తిళ్లను తగ్గించుకుని ప్రశాంతంగా పని చేయడానికి







చక్కటి మార్గాలు లభించాయని ఉద్యోగులు కొనియాడారు.

అమెరికాలో తెలుగు వారి సంక్షేమం కోసం 'నాట్స్' అందిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ఆ సంస్థ నాయకుడు రాజేష్ కండ్రు సభకు వివరించారు. తెలుగు సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సదస్సు ఏర్పాటు చేసేందుకు సహకరించిన 'నాట్స్' చైర్మన్ కిషోర్ కంచర్ల, అధ్యక్షుడు రాజ్ అల్లాడ, డాక్టర్ మల్లికార్జున నంద్యాల, టాంపా బే టీం నాయకులకు ముఖ్య అతిథి గోపాలన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి నాట్స్ టాంపా బే కోర్ టీమ్ సభ్యులు అను కోట, శ్రీనివాస్ మల్లాది, రాజేష్ కాండ్రు, సుధీర్ మిక్కిలినేని, రమేష్ కొల్లి, సుమంత్ రామినేని, విజయ్ కట్టా, సురేష్ బొజ్జా, నవీన్ మేడికొండ, అనిల్ అరెమడ, రవి కాళిదిండి, సంజయ్ కొండ, శిరీష దొడ్డపనేని తదితరులు సమష్టి కృషి చేశారు. కార్యక్రమానికి అంకితభావంతో సహకారం అందించిన మురళీకృష్ణ మేడిచెర్ల, కిషోర్ నారె, శ్రవణ్‌కుమార్ నిడిగంటిలకు నాట్స్ టాంపా బే విభాగం కృతజ్ఞతలు తెలియజేసింది.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## పుట్టినరోజు నాడే తెలుగు యువకుడి మృతి

**డెట్రాయిట్:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తెలంగాణ రాష్ట్రం నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామానికి చెందిన నిత్యానంద రెడ్డి (24) చికిత్స పొందుతూ మృతి చెందాడు. మిషిగన్ రాష్ట్రంలోని డెట్రాయిట్‌లో ఉంటున్న నిత్యానందరెడ్డి ఈ నెల 18న ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఒక కారు బలంగా ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడిని స్నేహితులు తక్షణం ఆసుపత్రిలో చేర్పించారు. బ్రెయిన్ డెడ్ అయ్యిందని డాక్టర్లు చెప్పారు. గురువారం నిత్యానందరెడ్డి పుట్టినరోజు కావడంతో అతడి స్నేహితులు ఆసుపత్రి బెడ్‌పైనే జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాసేపటి తర్వాత పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. పుట్టినరోజు నాడే నిత్యానందరెడ్డి కన్నుమూయడంతో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మూడేళ్ల క్రితం ఎంఎస్ చదివేందుకు యూఎస్ వెళ్లిన నిత్యానందరెడ్డి ఇటీవలే అక్కడ ఉద్యోగంలో చేరినట్టు తెలుస్తోంది. ఆయన మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి తీసుకొచ్చేలా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



## ఆరిజోనా కాంగ్రెషనల్ ప్రైమరీ ఎన్నికల్లో

# అమిష్ షా ఘన విజయం

**ఆరిజోనా:** అమెరికాలోని ఆరిజోనా డెమోక్రటిక్ కాంగ్రెషనల్ ప్రైమరీ ఎన్నికల్లో భారత సంతతికి చెందిన అమిష్ షా ఘన విజయం సాధించారు. ఆయన మితవాద డెమోక్రటిక్ నేత. వృత్తిరీత్యా ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యుడైన అమిష్ షా ప్రచారంలో భాగంగా దాదాపు 28 వేల ఇళ్లకు నేరుగా వెళ్లి ప్రజలను కలిసి మద్దతు కోరారు. ఈ క్షేత్రస్థాయి ప్రచారంతో డెమోక్రటిక్ పార్టీ కమిటీ (DCCC) మద్దతు పొందిన మాజీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ మార్లీన్ గాలన్ వుడ్స్‌పై ఆయన ఘన విజయాన్ని నమోదు చేశారు. వచ్చే నవంబరులో జరిగే అమెరికా కాంగ్రెస్ ప్రధాన ఎన్నికల్లో అమిష్ షా రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి కిక్కర్ జే ఫీలీతో తలపడనున్నారు.

ఈ విజయంపై అమిష్ షా స్పందిస్తూ... "ఇది కేవలం నా విజయం కాదు, ప్రజల విజయం. ఆరిజోనా ఓటర్లు తమ వాణిని స్పష్టంగా వినిపించారు. రాబోయే ప్రధాన ఎన్నికల్లో ప్రతి ఓటరు మద్దతు పొందడమే నా ముందున్న ప్రధాన లక్ష్యం. అన్ని వర్గాల ప్రజల మద్దతుతో విజయం సాధిస్తాననే ధీమా ఉంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

**అమిష్ షా నేపథ్యం:** 1960ల్లో అమెరికాకు వలస వచ్చిన గుజరాతీ దంపతులకు అమిష్ షా చికాగోలో జన్మించారు. నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన



ఆ తర్వాత బెర్కిలీ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ హెల్త్‌లో మాస్టర్స్ పట్టా పొందారు.

# రాజ్యసభలో వందేమాతరం బిల్లు



## జాతీయ గేయాన్ని అవమానిస్తే జైలుకే

జాతీయ గీతం 'జనగణమన..' స్థాయిలో వందేమాతరం గేయానికి చట్టపరమైన రక్షణలు కల్పించే దిశగా కేంద్రం కీలక అడుగు వేసింది. హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ శుక్రవారం రాజ్యసభలో వందేమాతరం బిల్లును ప్రవేశపెట్టారు. వందేమాతరం గేయాన్ని అవమానిస్తే జైలు శిక్ష పడేలా బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. అయితే, ఈ బిల్లుపై విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ సోమవారానికి వాయిదా పడింది. వందేమాతరం గేయం ఆలాపనను కావాలని అడ్డుకున్నా, గేయం ఆలాపన జరుగుతున్న సమయంలో ఇబ్బందులు కలిగించినా నేరంగా పరిగణించేలా ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్ టూ నేషనల్ ఆనర్ 1971 చట్టానికి కేంద్రం తాజా బిల్లులో మార్పులు ప్రతిపాదించింది. అయితే, విపక్షాలు మాత్రం ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛాహక్కుకు భంగం కలిగించేలా బిల్లులో నిబంధనలు ఉన్నాయని చెబుతున్నాయి. ఈ బిల్లుపై అభ్యంతరం చెబుతూ సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ జాన్ కేంద్రానికి లేఖ రాశారు. బిల్లును వెనక్కు తీసుకునే అంశాన్ని పరిశీలించాలని హోం మంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తి చేశారు. జాతీయ గీతం, జాతీయ గేయం స్థాయిలకు సంబంధించి ప్రస్తుమున్న రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా బిల్లు ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం పాత్ర మరువలేనిదని అన్నారు. అయితే, ఈ బిల్లుతో దేశభక్తి, వ్యక్తిగత స్వేచ్ఛ మధ్య ఉన్న సున్నితమైన సమతౌల్యం దెబ్బతినే అవకాశం ఉందని హెచ్చరించారు. బీజేపీ మాత్రం ఈ బిల్లును గట్టిగా సమర్థించింది. జాతీయ గేయమైన వందేమాతరంలో ఒకప్పుడు కొన్ని చరణాలను మాత్రమే ఆలపించేవారని, ఇప్పుడు పూర్తిస్థాయిలో పాడుతున్నారని బీజేపీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సేథ్ అన్నారు.



# సుమోపై విరిగిపడిన కొండచరియలు

## హిమాచల్ ప్రదేశ్‌లో దుర్ఘటన : 13 మంది మృతి

హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా జిల్లా గిరిజన ప్రాంతం పాంగిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కిలాడ్, ఉదయ్‌పూర్ రహదారిపై కదు నాలా సమీపంలో వెళ్తున్న టాటా సుమో వాహనంపై అకస్మాత్తుగా కొండ చరియలు విరిగిపడ్డాయి. భారీగా మట్టితో వాహనం పూర్తిగా కూరుకుపోవడంతో అక్కడికక్కడే 13 మంది మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు ప్రారంభించారు.

### ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగింపు..

ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందినట్లు భర్మౌర్-పాంగా ఎమ్మెల్యే డాక్టర్ జనక్ రాజ్ ధ్రువీకరించారు. ఘటన అనంతరం జిల్లా యంత్రాంగం, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టాయి. వర్షాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాల నేపథ్యంలో పర్వత ప్రాంతాల్లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తర్జన భర్జనలు

## పట్టుబడుతున్న సీజేపీ, అవసరం లేదంటున్న ప్రభుత్వ వర్గాలు




నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకోవాలని కాక్రోచ్ జనతా పార్టీ పట్టుపడుతోంది. అయితే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే ప్రసక్తే లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ పరిస్థితుల్లో బాధ్యతల నుంచి తప్పుకోవడమే అత్యంత సులువైన పని అని ప్రభుత్వ వర్గాలు వ్యాఖ్యానించినట్టు సమాచారం. రాజీనామా అంటే బాధ్యతల నుంచి పారిపోయినట్లేనని భావిస్తున్నట్టు తెలుస్తోంది.అందువల్ల రాజీనామా ప్రసక్తే లేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రజలు అప్పగించిన బాధ్యతను నిర్వర్తించాలని స్పష్టం చేశాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో లోపాలను సరిదిద్దడంపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటికే లోపాలకు సంబంధించి సమగ్ర జాబితాను కూడా సిద్ధం చేసిందని సమాచారం. త్వరలో దిద్దుబాటు చర్యల గురించి కూడా ప్రకటించనుంది. ఇప్పటికే ప్రభుత్వం పేపర్ లీక్ గ్యాంగులపై పలు చర్యలు తీసుకున్నట్ట సంబంధిత వర్గాలు తెలిపాయి. మరిన్ని కఠిన చర్యలు కూడా ఉంటాయని చెప్పాయి. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని సీజేపీ పట్టుబడుతున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. నీట్ పేపర్ లీక్‌పై ఆమరణ దీక్ష ప్రారంభించిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజుల తరువాత గురువారం దీక్షను విరమించిన విషయం తెలిసిందే. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లను ఆసుపత్రిలో కలిసిన అనంతరం ఈ ప్రకటన చేశారు. వాంగ్‌చుక్ దీక్ష విరమణపై సీజేపీ పార్టీ నేత అభిజిత్ దీప్కే హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టి జాతి అంతరాత్మను జాగృతం చేశారని ప్రశంసించారు. అయితే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకూ తమ నిరసనలు కొనసాగుతాయని సీజేపీ స్పష్టం చేసింది.

# పేపర్ లీకేజీ దోషులకు పదేళ్ల జైలు

## రూ. పదికోట్ల వరకూ జరిమానా, ముసాయిదా బిల్లును ఆమోదించిన కేంద్రం




పేపర్ లీక్స్‌ను అరికట్టేందుకు కేంద్రం ముసాయిదా బిల్లుకు శుక్రవారం కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ప్రకారం, పేపర్ లీకేజీ దోషులకు 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకూ జరిమానా విధించేలా నిబంధనలు రూపొందించినట్టు తెలుస్తోంది. నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో కేంద్రం భారీ ప్రక్షాళన తెరతీసినట్టు తెలుస్తోంది. విద్యార్థుల దేశవ్యాప్త నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎన్‌టీఏలో వివిధ స్థానాల్లోని 47 మంది కీలక వ్యక్తులను తొలగించినట్టు సమాచారం. మరికొందరిపై చర్యలు తీసుకోనున్నారు. అయితే, ఈ అధికారులు ఎవరనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఎన్‌టీఏ పునర్‌వ్యవస్థీకరణ దిశగా ఔట్‌సోర్సింగ్ విధానాలకు సమూల మార్పులు చేసేందుకు కేంద్రం నిర్ణయించినట్టు తెలుస్తోంది. లీకేజీలకు ఎలాంటి అవకాశం లేకుండా నిబంధనలు కఠినతరం చేయనున్నట్టు సమాచారం. ఎన్‌టీఏ పనితీరును మెరుగుపరిచేందుకు ఓ ప్రత్యేక కమిటీ సూచనలు చేయనుందని కూడా తెలుస్తోంది. ఈ మేరకు పబ్లిక్ ఎగ్జామినేషన్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్-2024 చట్టానికి మార్పులకు కేంద్ర కేబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపింది. పేపర్ లీక్స్‌కు పాల్పడే నిందితులకు శిక్ష వేసే చట్టాలు ఇప్పటికే అందుబాటులో ఉండగా, పేపర్ లీక్ ముఠాలు, గ్యాంగులను, సంస్థలను కూడా టార్గెట్ చేసేలా కేంద్రం మార్పులకు సిద్ధమైంది. ఉన్నతస్థాయి విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం దేశవ్యాప్త ఎంట్రన్స్ టెస్టులు నిర్వహించేందుకు కేంద్రం ఎన్‌టీఏను 2017లో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.



# కోర్టు విచారణ వీడియోలను వైరల్ చేయొద్దు

## సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు

కోర్టుల్లో విచారణలకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన షేర్ చేయడంపై సర్వోన్నత న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇకపై కోర్టు అనుమతి లేకుండా ఈ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్ అనుమతులు, లేదా సుప్రీం కోర్టు సెక్రటరీ జనరల్ అనుమతి తీసుకున్నాకే వీటిని డిజిటల్ వేదికల్లో షేర్ లేదా మోనెటైజేషన్‌కు పెట్టుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. న్యూస్ రిపోర్టింగ్‌కు మాత్రం ఈ నిబంధన వర్తించదని వివరణ ఇచ్చింది.కోర్టు కార్యకలాపాల వీడియోలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన షేర్ చేస్తున్నారంటూ ఓ జర్నలిస్టు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వీ మోహనల ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సోషల్ మీడియాలో ఇష్టారీతిన షేర్ చేస్తున్న కోర్టు వీడియోల కారణంగా న్యాయస్థానాల గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశం ఉందని పిటిషనర్ అన్నారు. కొన్ని రోజుల క్రితం న్యాయస్థానంలో ఒక లాయర్ తన చేతిలోని కాగితాలను గాల్లోకి విసరిన వీడియోలు వైరల్‌గా మారాయని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారమంతా ఒక జోక్‌గా మారిందని విచారం వ్యక్తం చేశారు. లైవ్ స్ట్రీమింగ్‌తో పాటు ఇతర వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంపై ఆంక్షలు విధించాలని కోరారు.ఈ అభ్యర్థనపై జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ.. కోర్టులు 24 గంటలు నడిచే ఎంటర్‌టైన్‌మెంట్ ఛానల్స్ కావని వ్యాఖ్యానించారు. కోర్టు విచారణల లైవ్ స్ట్రీమింగ్‌లపై కూడా పరిమితులు ఉండాలని అన్నారు. కోర్టులేమీ లైవ్ ఎంటర్‌టైన్‌మెంట్ చానల్స్ కావని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లు, లైవ్ స్ట్రీమింగ్‌లకు సంబంధించి లింక్‌లను కూడా ఇష్టారీతిన షేర్ చేస్తున్నారని, వీటిపై కూడా పరిమితులు ఉండాలని జస్టిస్ బాగ్చీ అన్నారు. ఇందుకు సంబంధించి మెటా, ఎక్స్, ఇతర సోషల్ మీడియా వేదికలకు కూడా సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.

# బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్ రాజీనామా



బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్ తన పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. అవామీ లీగ్ పార్టీకి చెందిన షాబుద్దీన్ 2023 ఏప్రిల్ నెలలో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. 2028 ఏప్రిల్‌తో ఆయన పదవీకాలం ముగుస్తుంది. అయితే, పదవీకాలం ముగియడానికి రెండేళ్ల సమయం ఉండగానే ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ప్రభుత్వ ఒత్తిడి కారణంగానే షాబుద్దీన్ రాజీనామా చేసినట్లు రాయిటర్స్ పేర్కొంది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా 2024 నుంచి ఇండియాలో తలదాచుకుంటున్నారు. ఆమె ఈ ఏడాది డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లిపోవాలని నిశ్చయించుకున్నట్లు గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లిన తర్వాత అవామీ లీగ్ పార్టీని బలోపేతం చేస్తానని షేక్ హసీనా చెప్పినట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. హసీనా తిరిగి వస్తుందన్న ప్రచారం నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం అప్రమత్తం అయింది. అవామీ లీగ్ పార్టీకి చెందిన షాబుద్దీన్‌ను పదవి నుంచి దిగిపొమ్మని ప్రభుత్వం అడిగినట్లు రాయిటర్స్ వెల్లడించింది. బంగ్లాదేశ్ మీడియా కథనాల మేరకు.. షాబుద్దీన్ ఇండియాలో తలదాచుకుంటున్న షేక్ హసీనాతో మళ్లీ సంప్రదింపులు జరపడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విషయం తెలిసి ప్రభుత్వం తీవ్ర అసంతృప్తికి గురైంది. ఈ నేపథ్యంలోనే షాబుద్దీన్ రాజీనామాకు దారితీసింది.







# తొలగని యుద్ధమేఘాలు

## ట్రంప్ ప్రతిపాదనను తిరస్కరించిన ఇరాన్

పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించిన కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఈ ప్రతిపాదనను ఇరాక్ ప్రధానమంత్రి ద్వారా టెహ్రాన్‌కు చేరవేసినట్టు సమాచారం. అయితే, ఈ తాత్కాలిక కాల్పుల విరమణకు ఇరాన్ అంగీకరించలేదని నివేదికలు పేర్కొన్నాయి. కొద్ది రోజులపాటు యుద్ధాన్ని నిలిపివేయడం సమస్యకు పరిష్కారం కాదని ఇరాన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో అమెరికా లేదా దాని మిత్రదేశాల నుంచి మళ్లీ దాడులు జరగవని స్పష్టమైన భద్రతా హామీలు, శాశ్వత శాంతి ఒప్పందానికి దారితీసే రాజకీయ చర్యలు అవసరమని టెహ్రాన్ పేర్కొన్నట్లు సమాచారం. యుద్ధాన్ని తాత్కాలికంగానైనా నిలిపివేయాలని ట్రంప్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇరాన్ మాత్రం ముందుగా దీర్ఘకాలిక పరిష్కారానికి హామీలు కావాలని పట్టుబడుతోంది. దీంతో మధ్యవర్తిత్వ చర్చలు మరింత క్లిష్టంగా మారుతున్నాయి. ఇదిలా ఉండగా, పశ్చిమాసియాలోని తాజా పరిణామాలపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, అన్ని పక్షాలు సంయమనం పాటించాలని కోరింది.

# మద్యం కల్తీతోనే సౌదీ యువరాజు మృతి





**దర్యాప్తు బృందాల వెల్లడించిన కీలకాంశాలు**

గతేడాది లండన్‌లోని ఒక విలాసవంతమైన హోటల్‌లో మరణించిన సౌదీ యువరాజు కేసులో బ్రిటన్ దర్యాప్తు అధికారులు కీలక విషయాలు వెల్లడించారు. సౌదీ రాజ కుటుంబానికి చెందిన 29 ఏళ్ల యువరాజు అబ్దుల్లా బిన్ ఫహద్ బిన్ అబ్దుల్లా బిన్ అబ్దులజీజ్ బిన్ జలావీ అల్ సౌద్ లండన్‌లోని ఒక విలాసవంతమైన హోటల్‌లో గతేడాది నవంబర్‌లో మరణించారు. అనేక రకాల మత్తుపదార్థాలు, మద్యం, అలాగే కొన్ని ప్రిస్క్రిప్షన్ మందులను కలిపి తీసుకోవడం వల్ల గుండె ఆగిపోయి మరణించినట్టు దర్యాప్తులో తేలింది. కోర్టు ఈ మరణాన్ని 'అనుకోకుండా ప్రమాదకర చర్యల వల్ల సంభవించిన మరణం'గా నమోదు చేసింది. ఆత్మహత్య లేదా ఇతరుల ప్రమేయానికి ఎలాంటి ఆధారాలూ లభించలేదని కోర్టు పేర్కొంది. యువరాజు 2025 నవంబర్ 19న లండన్‌లోని కెన్సింగ్టన్ ప్రాంతంలోని మారియట్ హోటల్‌లో బస చేశారు. నవంబర్ 25వ తేదీ ఉదయం హోటల్ సిబ్బంది ఆయనను గదిలోని బాత్రూమ్ నేలపై అపస్మారక స్థితిలో గుర్తించారు. హోటల్ సిబ్బంది వెంటనే అత్యవసర సేవలకు సమాచారం అందించారు. వైద్య సిబ్బంది చేరుకునేటప్పటికే యువరాజు మరణించారు. పోస్టుమార్టమ్‌లో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ప్రిన్స్ అబ్దుల్లా రక్తంలో ప్రతి 100 మిల్లీలీటర్లకు 222 మిల్లీగ్రాముల ఆల్కహాల్ గాఢత ఉన్నట్లు తేలింది. ఇక, పార్టీ డ్రగ్‌గా పిలిచే గామా హైడ్రాక్సీబ్యూటిరేట్ ప్రాణాంతక స్థాయిలో ఉండటంతో పాటు, గంజాయి, జానాక్స్, ఆందోళన నివారణ మందుల ఆనవాళ్లను కూడా ఆయన శరీరంలో కనుగొన్నారు. ఈ పదార్థాల కలయిక గుండెపోటుకు దారితీసి, చివరికి అతడి మరణానికి కారణమైందని వైద్య నిపుణులు నిర్ధారించారు.

# పాక్‌లో ఆత్మాహుతి దాడి : పదిహేను మంది మృతి



పాకిస్థాన్‌లోని వాయవ్య ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలో గురువారం రాత్రి ఆత్మాహుతి దాడి జరిగింది. టాంక్ జిల్లాలోని సెక్యూరిటీ చెక్‌పోస్ట్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఉగ్రవాదులు పేలుడు పదార్థాలతో నిండిన వాహనంతో సెక్యూరిటీ చెక్‌పోస్టు రక్షణ గోడను ఢీకొట్టారు. దీంతో భారీ పేలుడు సంభవించింది. పేలుడి ధాటికి 15 మంది ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో12 మంది సైనికులు, ఇద్దరు పోలీసులు, ఓ అటవీ అధికారి ఉన్నారు. ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ సైన్యం ప్రతీకార దాడికి దిగింది. 12 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ ఉగ్రదాడి చేసింది ఏ గ్రూపు అన్నది తెలియరాలేదు. ఇది తాలిబన్ మిలిటెంట్ గ్రూప్ 'తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్' దాడి అయి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఆత్మాహుతి దాడిపై పాకిస్థాన్ ఆర్మీ స్పందిస్తూ.. '15 మంది వీరపుత్రులు అత్యున్నత త్యాగం చేసి వీరమరణం పొందారు' అని పేర్కొంది.



# నౌకాదళ దిగ్బంధం.. వాణిజ్య నౌకల రక్షణే ధ్యేయం

## నౌకాదళ దిగ్బంధం.. వాణిజ్య నౌకల రక్షణే అమెరికా లక్ష్యం

ఇరాన్ సైనిక స్థావరాలపై అమెరికా బలగాలు తమ దాడిని మరింత ఉధృతం చేశాయి. అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించిన వివరాల ప్రకారం, యూఎస్ దళాలు వరుసగా 13వ రోజు రాత్రి కూడా ఇరాన్‌లోని పలు వ్యూహాత్మక లక్ష్యాలపై వైమానిక దాడులు నిర్వహించాయి. అమెరికా కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 6:45 గంటలకు ఈ దాడుల పర్వం ప్రారంభమైంది. 'ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్' అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు పొంచి ఉన్న ముప్పును నివారించడం, ఇరాన్‌ను జవాబుదారీగా చేయడమే ఈ దాడుల ముఖ్య ఉద్దేశమని జుజుబీజావీ స్పష్టం చేసింది. గత తొమ్మిది రోజులుగా పునఃప్రారంభించిన నౌకాదళ దిగ్బంధం ద్వారా ఇరాన్ రేవుల్లోకి ప్రవేశించకుండా లేదా బయటకు వెళ్లకుండా ఇప్పటివరకు 12 వాణిజ్య నౌకలను దారి మళ్లించగా, ఒక నౌకను పూర్తిగా నిరోధించినట్లు అమెరికా అధికారులు తెలిపారు. ఈ దాడుల నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఇప్పటి నుంచి నౌకలకు, సరకు రవాణాకు లేదా వాటికి సంబంధించిన దేనికైనా నష్టం వాటిల్లితే... ఆ నష్టపరిహారాన్ని అమెరికా ఆధీనంలో ఉన్న ఇరాన్ సొమ్ము నుంచే వసూలు చేయడం జరుగుతుంది. ఇది అత్యంత న్యాయమైన, నిష్పాక్షికమైన చర్య'అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.'అణు ఆయుధాలను అస్సలు సహించం' ఇరాన్ ఎలాంటి పరిస్థితుల్లోనూ అణు ఆయుధాన్ని పొందేందుకు వీల్లేదని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇరాన్.. అణు ఆయుధాల గురించి ఆలోచించడానికి కూడా వీల్లేదని, ప్రతీకార చర్యలకు వారు సిద్ధంగా లేరని ట్రంప్ చెప్పారు. ఈ చర్యను గతంలోనే ఇతర అమెరికా అధ్యక్షులు లేదా ఇతర దేశాలు చేసి ఉండాల్సిందని, వేరే ఎవరూ చేయలేకపోయిన పనిని తాము చేసి చూపిస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# ఆసియా క్రీడల క్వార్టర్ ఫైనల్లో భారత్

**నాకౌట్‌లో తలపడే జట్లు ఇవే..!**

జపాన్ ఆతిథ్యమిస్తున్న ఆసియా క్రీడలు-2026 క్రికెట్ నాకౌట్ బెర్తులు ఖరారయ్యాయి. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ మెగా టోర్నీ కోసం తాజాగా డ్రా తీయగా భారత పురుషుల జట్టు నేరుగా నాకౌట్‌కు దూసుకెళ్లింది. టీమిండియాతో పాటు పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ సైతం క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించాయి. మహిళల విభాగంలోనూ భారత్ సహా నాలుగు జట్లు క్వార్టర్ ఫైనల్ ఆడనున్నాయి. ఆసియా క్రీడల క్రికెట్ మ్యాచ్‌ల షెడ్యూల్ వచ్చేసింది. జపాన్ వేదికగా జరగనున్న ఈ మెగా ఈవెంట్ డ్రా తీయగా.. భారత పురుషుల, మహిళల జట్లు క్వార్టర్స్‌కు అర్హత సాధించాయి. పురుషుల విభాగంలో మిగిలిన వాటిని క్వార్టర్స్‌కు క్వాలిఫయింగ్ రౌండ్ కోసం ఆరు జట్లను రెండు గ్రూపులుగా విభజించారు.

గ్రూప్-ఎలో అఫ్గనిస్థాన్, జపాన్, నేపాల్ ఉండగా.. గ్రూప్-బిలో హాంకాంగ్ చైనా, మలేషియా, ఒమన్ జట్లు నిలిచాయి. మహిళల క్రికెట్ విభాగంలో అవసరం లేకుండానే ఎనిమిది




జట్లు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించాయి. నేరుగా నాకౌట్ పోరు నిర్వహించనుండగా టీమిండియాతో జపాన్ తలపడనుంది. ఈ మ్యాచ్ విజేత బంగ్లాదేశ్, చైనా మ్యాచ్ గెలుపొందిన జట్టును ఢీకొట్టనుంది.

**సెప్టెంబరు 17 నుంచి..**

ఆసియా క్రీడల్లో క్రికెట్ మ్యాచ్‌లు సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు జరుగుతాయి. పురుషుల జట్ల మ్యాచ్‌లు సెప్టెంబరు 24న మొదలై అక్టోబరు 1న పూర్తవుతాయి. మహిళల జట్ల మ్యాచ్‌లు మాత్రం ఆరు రోజుల్లోనే ముగియనున్నాయి. సెప్టెంబరు 17 నుంచి 22 వరకు మ్యాచ్‌లు జరిగాక ఛాంపియన్ ఎవరో తెలిపోతుంది.

## ఆ హాఫ్ సెంచరీ
# మా అమ్మకే అంకితం: సూర్యవంశీ!




జింబాబ్వేతో తొలి టీ20లో మెరుపు హాఫ్ సెంచరీతో అదరగొట్టిన భారత యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ.. మ్యాచ్ అనంతరం బీసీసీఐకి ఇంటర్వ్యూ ఇచ్చాడు. తన ఇన్నింగ్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జింబాబ్వేతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించిన చేసిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

'కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. రాబోయే మ్యాచ్‌లకు ఇది మంచి ప్రేరణగా ఉంటుంది. నేను నా జోన్‌లోనే ఉన్నాను. నా బలం ఏంటో నాకు తెలుసు. నా బలంపై నమ్మకం పెట్టుకునే ఆడాను. అదే నాకు విజయాన్ని అందించింది. నా కుటుంబానికి, కోచ్‌లకు, కష్ట సమయాల్లో నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ నా హాఫ్ సెంచరీని అంకితం చేస్తున్నాను. నేను చేసి 'ఎ' సెలబ్రేషన్ మా అమ్మ కోసం. మరో సెలబ్రేషన్ రింకూ భయ్యా (రింకూ సింగ్)తో జరిగిన ఓ సంభాషణ ఆధారంగా చేశాను' అని వైభవ్ సూర్యవంశీ వివరించాడు.

**హరారే మైదానం నచ్చింది**

'ఇక్కడి వాతావరణం నాకు చాలా నచ్చింది. కొన్ని మైదానాల్లో పరుగులు చేయడం సహజంగానే సులభంగా అనిపిస్తుంది. హరారే కూడా అలాంటి మైదానమే కావచ్చు. అయితే దీన్ని నేను తేలికగా తీసుకోను. ఇంకా మెరుగుపడుతూ జట్టుకు నా వంతు సహకారం అందించేందుకు శ్రమిస్తాను' అని వైభవ్ పేర్కొన్నాడు. తొలి టీ20లో విజయం సాధించిన భారత జట్టు.. శనివారం అదే హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగే రెండో టీ20లో జింబాబ్వేతో తలపడుతుంది. ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని టీమిండియా లక్ష్యంగా పెట్టుకుంది.

## 'ఫిడే' సింహాసనంపై విశ్వనాథన్ ఆనంద్



భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌కు అరుదైన గౌరవం లభించింది. చదరంగం ఆటలో సుదీర్ఘ అనుభవమున్న ఆనంద్ అంతర్జాతీయ చెస్ సమాఖ్య (FIDE) మధ్యంతర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ప్రస్తుతం ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయన.. కొన్ని రోజులు తాత్కాలిక అధ్యక్షుడిగా సేవలందించనున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు అర్కాడీ ద్వోర్కోవిచ్‌పై యూరోపియన్ యూనియన్ ఆంక్షలు విధించడంతో తాత్కాలిక ప్రాతిపదికన భారత లెజెండ్‌కు అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టింది ఫిడే. ఈ విషయాన్ని శుక్రవారం 'ఎక్స్' వేదికగా అధికారికంగా వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్నందున.. రష్యా ఆటగాళ్లను అర్కాడీ లక్ష్యంగా చేసుకోవడంపై ఆగ్రహించిన యూరోపియన్ యూనియన్ ఆయనపై వేటు వేసింది. 2012-28 మధ్య కాలంలో రష్యా ఉప ప్రధానిగా పనిచేసిన అర్కాడీ.. ఆపై ఫిడే అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2018 ఎన్నికల్లో గెలుపొందిన ఆయన 2022లో మళ్లీ విజయం సాధించడంలో ఆనంద్ కీలక పాత్ర పోషించాడు. దాంతో భారత దిగ్గజం ఫిడే ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అయితే అర్కాడీపై ఆంక్షల నేపథ్యంలో అధ్యక్ష పదవి ఖాళీ అవ్వడంతో.. డిప్యూటీ ఆనంద్‌ను ప్రమోట్ చేసింది ఫిడే. తనను అధ్యక్షుడిగా నియమించినందుకు ఆనంద్ ఫిడేకు ధన్యవాదాలు తెలిపారు.

## ఓటీటీలో వరల్డ్ కప్ మేనియా

**వారంలో కోటిన్నర వ్యూస్‌తో రికార్డు!**




ఫిఫా వరల్డ్ కప్ ముగిసినా.. స్టార్ ఆటగాళ్ల ప్రదర్శనను, సంచలన విజయాలను, గోల్స్ రికార్డులను అభిమానులు గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. ఈ మెగా టోర్నీని జీ5 చానెల్‌లో జోరుగా వీక్షించిన ఫ్యాన్స్.. ఓటీటీలో మాత్రం రెప్పవాల్చకుండా చూసేశారట. తాజాగా ఒర్మాక్స్ స్ట్రీమ్‌వ్యూ ర్యాంకింగ్స్‌లో ఈ విషయం బయటపడింది. ఫిఫా వరల్డ్ కప్ పోటీలకు ఓటీటీలో అత్యధిక వ్యూస్ వచ్చాయని... ఏకంగా 1.5 కోట్ల మంది సాకర్ పండుగను వీక్షించి మురిసిపోయారని ఈ ర్యాంకింగ్స్ పేర్కొంది. అమెరికా, మెక్సికో, కెనడా సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా వరల్డ్ కప్‌ను భారతీయులు తెగ చూశారు. లియోనల్ మెస్సీ, కిలియన్ ఎంబాపే, క్రిస్టియానో రొనాల్డో.. వంటి స్టార్ ఆటగాళ్లు పోటీపడిన ఈ ఈవెంట్‌ను కళ్లార్పకుండా చూశారు. టీవీలో, ఓటీటీలో.. తమ సౌకర్యాన్ని బట్టి ఈ మెగా టోర్నీని వీక్షించారని ఒర్మాక్స్ స్ట్రీమ్‌వ్యూ ర్యాంకింగ్స్ తెలిపింది. జూలై 13-19 .. ఈ చివరి వారంలో ప్రపంచ కప్ పోటీలకు సాధారణం కంటే 40 శాతం వీక్షణలు అధికంగా వచ్చాయట.

## కెప్టెన్‌గా తొలి విజయం..

**శ్రేయస్ అయ్యర్ ఆనందం**




టీమిండియా టీ20 కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రేయస్ అయ్యర్ వరుసగా ఏడు మ్యాచ్‌ల నిరీక్షణ తర్వాత తన తొలి విజయాన్ని రుచి చూశాడు. ఐర్లాండ్, ఇంగ్లాండ్ చేతుల్లో సిరీస్ కోల్పోయిన భారత జట్టు జింబాబ్వే పర్యటనను గెలుపుతో శుభారంభం చేసింది. గురువారం జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

"ఇంతకంటే సంతోషకరమైన విషయం మరొకటి ఉండదు. మా కుర్రాళ్లు అద్భుతంగా రాణించారు. ప్రణాళికలను చక్కగా అమలు పరిచారు. కెప్టెన్‌గా నా మొదటి విజయం అందుకోవడం ఎంతో సంతోషాన్నిస్తోంది." అంటూ శ్రేయస్ అయ్యర్ వ్యాఖ్యానించాడు. వైభవ్ భయం లేకుండా ఆడాడని, అతడి ఇన్నింగ్స్ (19 బంతుల్లో 50; 4 ఫోర్లు, 4 సిక్సర్లు) అసాధారణమైనదని శ్రేయస్ ప్రశంసించాడు. గతంలో అండర్-19 ఫైనల్‌లో ఇక్కడ 175 పరుగులు సాధించిన అనుభవం ఉండటంతో మైదానంలోకి అడుగుపెట్టినప్పుడల్లా వైభవ్ ఎంతో ఆత్మవిశ్వాసంతో ఉంటున్నాడని పేర్కొన్నాడు. పునరాగమనం చేసిన మయాంక్ యాదవ్ సరైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేసి ప్రత్యర్థికి పరుగులు రాబట్టే అవకాశం ఇవ్వకుండా అద్భుతమైన ఆరంభాన్ని అందించాడని తెలిపాడు.

శ్రేయస్ అయ్యర్ అరుదైన ప్రపంచ రికార్డు

ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ ఒక విశేషమైన ఘనతను సాధించాడు. అంతర్జాతీయ టీ20ల్లో కెప్టెన్‌గా వరుసగా మొదటి 8 మ్యాచ్‌ల్లోనూ టాస్ గెలిచిన తొలి కెప్టెన్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు ఎంఎస్ ధోనీ (7), బహామాస్‌కు చెందిన గ్రెగోరీ టేలర్ (7) పేరిట ఉండేది.

## పొట్టి ఫార్మాట్‌లో రెండో స్థానానికి జోస్ బట్లర్



ఇంగ్లాండ్ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ జోస్ బట్లర్ పొట్టి ఫార్మాట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్‌గేల్‌ను దాటేసి ప్రపంచంలోనే రెండో స్థానానికి దూసుకెళ్లాడు.' ది హండ్రెడ్ 2026' టోర్నీలో మాంచెస్టర్ సూపర్ జెయింట్స్ తరపున ఆడుతున్న బట్లర్ లండన్ స్పిరిట్‌తో జరిగిన మ్యాచ్‌లో 16 పరుగులు చేసి ఈ అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఇప్పటివరకు 14,562 పరుగులతో రెండో స్థానంలో ఉన్న క్రిస్ గేల్‌ను వెనక్కి నెట్టి బట్లర్ తన రన్ వేటను 14,572 పరుగుల వద్ద (487 ఇన్నింగ్స్‌లు) నిలిపాడు. వెస్టిండీస్ ఆల్ రౌండర్ కీరన్ పొలార్డ్ 14,803 పరుగులతో (663 ఇన్నింగ్స్‌లు) ఆల్-టైమ్ టాప్ రన్ స్కోరర్‌గా మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. పొలార్డ్ స్థానాన్ని చేరుకోవడానికి బట్లర్‌కు ఇంకా కేవలం 231 పరుగుల దూరం మాత్రమే ఉంది.

# రాజమౌళి 'వారణాసి'కి ఆల్ క్లియర్

**ఒక్క రూపాయి తీసుకోకుండా టైటిల్ ఇచ్చిన దర్శకుడు**




దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' టైటిల్ వివాదానికి ఎట్టకేలకు ముగింపు పడింది. ఈ టైటిల్‌ను ఇప్పటికే మరో దర్శకుడు రిజిస్టర్ చేయించుకోవడంతో రాజమౌళి సినిమా పేరుపై సందిగ్ధత నెలకొంది. అయితే ఇప్పుడు ఎలాంటి వివాదం లేకుండా ఆ సమస్యకు సానుకూల పరిష్కారం లభించింది. 'వారణాసి' టైటిల్‌ను దర్శకుడు సీహెచ్ సుబ్బారెడ్డి 2023లో ఫిలిం ఛాంబర్‌లో తన నిర్మాణ సంస్థ పేరిట అధికారికంగా రిజిస్టర్ చేయించారు. ఆది సాయి కుమార్, రకుల్ ప్రీత్ సింగ్‌లతో తెరకెక్కించిన 'రఫ్' సినిమా ద్వారా గుర్తింపు పొందిన ఆయన, అదే టైటిల్‌తో సనాతన ధర్మంనేపథ్యంలో ఓ భారీ చిత్రాన్ని రూపొందించనున్నట్లు గతంలో ప్రకటించి పోస్టర్‌ను కూడా విడుదల చేశారు.

ఇదే సమయంలో రాజమౌళి–మహేష్‌బాబు కాంబినేషన్ చిత్రానికి కూడా 'వారణాసి' అనే పేరును పరిశీలిస్తున్నారనే వార్తలు రావడంతో ఇండస్ట్రీలో చర్చ మొదలైంది. టైటిల్ విషయంలో వివాదం తలెత్తుతుందనే ప్రచారం జరిగినా దర్శకుడు సుబ్బారెడ్డి అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. తెలుగు సినిమా గౌరవం దృష్ట్యా ఎలాంటి ఆర్థిక ప్రయోజనం ఆశించకుండా 'వారణాసి' టైటిల్‌ను రాజమౌళి చిత్రానికి ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు ఆయన ప్రకటించారు. నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్, దర్శకుల సంఘం మాజీ అధ్యక్షుడు వీరశంకర్‌తో కలిసి నిర్మాత కేఎల్ నారాయణను కలిసి ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేశారు.

ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. 'వారణాసి' తనకు కేవలం ఒక సినిమా టైటిల్ మాత్రమే కాదు ఓ భావోద్వేగమని చెప్పారు. టైటిళ్లను వ్యాపారంగా చూడలేదని... ఒక్క రూపాయి కూడా తీసుకోవాలనే ఆలోచన తనకు రాలేదని స్పష్టం చేశారు. తన అభిమాన హీరో మహేష్‌బాబు, దర్శకుడు రాజమౌళి, నిర్మాత కేఎల్ నారాయణ కలిసి చేస్తున్న భారీ చిత్రానికి ఈ టైటిల్ ఉపయోగపడడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇక దర్శకుడు వీరశంకర్ కూడా సుబ్బారెడ్డి నిర్ణయాన్ని అభినందించారు. పరిశ్రమ ప్రయోజనాల కోసం పరస్పరం సహకరించుకోవడం మంచి సంప్రదాయమని, భవిష్యత్‌లో టైటిల్ వివాదాలకు ఇది ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

# ఇప్పటికీ సింగిలే

**పెళ్లి చేసుకోవాలని అనుకున్న వారు మెసేజ్ చేయండి**



ఒకప్పుడు 'ఆనందం' సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న హీరోయిన్ రేఖ వేదవ్యాస్ చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్నారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వ్యక్తిగత జీవితం, ప్రేమ, పెళ్లి గురించి ఆమె చెప్పిన విషయాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాను ఇప్పటికీ పెళ్లి చేసుకోలేదని, సల్మాన్‌ఖాన్‌లాగే సింగిల్‌గానే ఉండిపోతానేమో అంటూ నవ్వేశారు. కాబోయే భర్త ఎలా ఉండాలని అడిగిన ప్రశ్నకు రేఖ ఎంతో పరిపక్వతతో సమాధానం ఇచ్చారు. యవ్వనంలో జీవిత భాగస్వామి గురించి ఎన్నో అంచనాలు, పెద్ద జాబితాలు ఉండేవని, కానీ ఇప్పుడు అలాంటివి ఏమీ లేవని చెప్పారు. పర్‌ఫెక్ట్ మనిషి ఎవరూ ఉండరు. నేనూ పర్‌ఫెక్ట్ కాదు. నిజంగా ప్రేమించే మంచి మనసున్న వ్యక్తి దొరికితే చాలన్నారు. నిజంగా పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశం ఉన్నవారు తన ఇన్‌స్టాగ్రామ్ ఐడీ anandam_rekhaకు మెసేజ్ చేయొచ్చని చెప్పారు. టైమ్‌పాస్ కోసం కాదు, జీవిత భాగస్వామిగా ఆలోచించే వారు మాత్రమే సంప్రదించాలని స్పష్టం చేశారు. వన్‌సైడ్ లవ్ చాలా పవర్‌ఫుల్ అని అభిప్రాయపడిన రేఖ.. అయితే అది మనసులోనే దాచుకోకుండా, నిజంగా ప్రేమిస్తే సరైన సమయంలో ధైర్యంగా చెప్పాలని యువతకు సూచించారు. నిజమైన ప్రేమను గౌరవించి, కుటుంబ సభ్యుల అంగీకారంతో జీవితాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆమె సలహా ఇచ్చారు.

# నా సీన్లన్నీ కట్ చేశారు
## నటి ఆనంది



తమిళ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' ఇటీవల ప్రపంచవ్యాప్తంగా విడుదలై ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా విజయవంతంగా ప్రదర్శితమవుతున్న సమయంలో నటి ఆనంది చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. 'జననాయగన్' చిత్రంలో కీలక పాత్ర పోషించిన ఆనంది... విడుదలైన వెర్షన్‌లో తన పాత్రకు సంబంధించిన సన్నివేశాలన్నీ తొలగించారని ఆవేదన వ్యక్తం చేసింది.

ఆ వీడియోలో మాట్లాడిన ఆనంది.. విజయ్ చివరి సినిమాలో నటించే అవకాశం రావడం తనకు ఎంతో ప్రత్యేకమైందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు ఏడాది పాటు సమయం కేటాయించి, ఎంతో శ్రమించి పనిచేశానని తెలిపారు. అయితే సినిమా విడుదలైన తర్వాత థియేటర్‌లో చూసినప్పుడు తన సన్నివేశాలు పూర్తిగా కనిపించకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యానని చెప్పారు. ఒక పెద్ద స్టార్ సినిమా కావడంతో ఎంతో అంకితభావంతో పనిచేశానని... కానీ చివరకు తన పాత్రను పూర్తిగా తొలగించడం బాధ కలిగించిందన్నారు. ఒక నటిగా ఇలాంటి పరిస్థితి ఎదురవడం ఎంతో నిరాశ కలిగించే విషయమని ఆమె భావోద్వేగంగా వెల్లడించారు. ఆమె షేర్ చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పలువురు అభిమానులు, నెటిజన్లు ఆమెకు మద్దతుగా స్పందిస్తూ, నటీనటుల కష్టాన్ని గౌరవించాలని కామెంట్లు చేస్తున్నారు.

'జన నాయగన్' సినిమా విడుదలకు ముందు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) పలు అభ్యంతరాలు వ్యక్తం చేసింది. మొత్తం 12కీలక మార్పులు చేయాలని చిత్రబృందానికి సూచించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ మార్పుల కారణంగా సినిమా నిడివి తగ్గించాల్సి రావడంతో కొన్ని పాత్రలకు సంబంధించిన సన్నివేశాలు తొలగించి ఉండవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆనంది పాత్ర కూడా ఎడిటింగ్‌లో తొలగించబడిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాం టి అధికారిక వివరణ రాలేదు. ఆనంది కేవలం నటి మాత్రమే కాదు క్లాసికల్ డ్యాన్సర్, యోగా ట్రైనర్ కూడా. టెలివిజ న్‌లో ప్రసారమైన'డాన్స్ జోడీ డాన్స్ 3.0', 'జోడీ నంబర్ 1' వంటి ప్రముఖ రియాలిటీ షోల ద్వారా మంచి గుర్తింపు సంపాదించారు. పలు సీరియళ్లలోనూ నటించి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు.



# మళ్లీ టీవీ సీరియళ్లలోకి అవికా గోర్!

'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి అవికా గోర్. బుల్లితెరపై కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత వెండితెరపై, ఓటీటీల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అయితే ఈ భామ మళ్లీ టీవీ సీరియల్స్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా సోషల్ మీడియాలో ఆమె చేసిన ఓ పోస్ట్ ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. "ప్రయాణం మొదలుపెట్టిన చోటుకే మళ్లీ చేరుకోవడం ఎంతో అందమైన విషయం. దీని గురించి నేను ఎక్కువగా మాట్లాడను. మనం కొత్త దారుల్లో ప్రయాణించడాన్ని ఎప్పుడూ సెలబ్రేట్ చేసుకుంటాం. కానీ జీవితం అప్పుడప్పుడు మనల్ని మన మూలాల దగ్గరికి తీసుకెళ్తుంది. అది వెనక్కి తగ్గినట్టు కాదు. ఒక కొత్త కోణంలో దాన్ని అర్థం చేసుకునేంతగా మనం ఎదిగామని అర్థం." అంది అవికా

ఊహాగానాలకు కారణం: ఇటీవల అవికా గోర్ 'ఎస్జే స్టూడియోస్'ని సందర్శించింది. అప్పటినుంచే ఆమె కొత్త టీవీ ప్రాజెక్ట్ ప్రారంభించబోతున్నారనే ప్రచారం మొదలైంది. దానికి తోడు తాజాగా ఆమె ఈ పోస్ట్ కూడా పెట్టడంతో ఆమె మళ్లీ బుల్లితెరపైకి రీఎంట్రీ ఇస్తోందంటూ అభిమానుల్లో తీవ్రఆసక్తి పెరిగింది.

# 'రామాయణ' గ్లోబల్ సందడి

దర్శకుడు నితీష్ తివారి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ' గ్లోబల్ ప్రమోషన్లు జోరందుకున్నాయి. అమెరికాలో జరుగుతున్న ప్రముఖ శాన్ డియాగో కామిక్–కాన్ 2026 వేడుకల్లో చిత్ర బృందం పాల్గొని సందడి చేసింది. రణ్‌బీర్‌కపూర్, 'కేజీఎఫ్' ఫేమ్ యష్,దర్శకుడు నితీష్ తివారీలతోపాటు నిర్మాత నమిత్ మల్హోత్రా ఈ కార్యక్రమంలో మెరిశారు. ఈ సందర్భంగా రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్ ప్రదర్శన, నిబద్ధతపై యష్ ప్రశంసల జల్లు కురిపించారు. "రాముడి పాత్ర పోషించడం చాలా కష్టం. రణ్‌బీర్ కపూర్ ఈ పాత్ర కోసం ఎంతగానో కష్టపడి అద్భుతంగా నటించారు. ఈ సినిమా చూసినప్పుడు ఆయన నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుంది. ఇలాంటి మహా కావ్యాన్ని తెరకెక్కించాలంటే బలమైన సంకల్పం ఉండాలి. మంచి టీమ్ కుదిరినప్పుడు ప్రతీదీ అనుకూలిస్తుంది' అని యష్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభించాక జీవితానికి సంబంధించిన ఎన్నోవిషయాలను అర్థం చేసుకోవడం మొదలుపెట్టామని, మేకప్ నుంచి లుక్స్ వరకు సాంకేతికంగా ఇది ఎంతో సవాలుతో కూడుకున్న పని అని చెప్పారు. తమ శక్తివంచన లేకుండాశ్రమించామని ధీమావ్యక్తం చేశారు.



# ఆమెతో కలసి స్టెప్స్ వేయాలని ఉంది

## ఐకాన్ స్టార్ అల్లు అర్జున్

మెగాస్టార్ చిరంజీవి, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈ ఇద్దరు హీరోలకు ఒక హీరోయిన్ అంటే చాలా ఇష్టం. కానీ ఆమెతో ఒక్క సినిమా కూడా చేయలేదు. ఈ స్టార్ హీరోలిద్దరూ ఆమెతో ఒక్కసారైనా డ్యాన్స్ చేయాలని బహిరంగంగా తమ ఆకాంక్షను వ్యక్తం చేశారంటే ఆ నటి టాలెంట్ ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రత్యేకమైన హీరోయిన్ మరెవరో కాదు... లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి.... అంతర్జాతీయ స్థాయిలో తన స్టెప్పులతో గుర్తింపు తెచ్చుకున్న బన్నీ ఒక వేడుకలో సాయిపల్లవి డ్యాన్స్ ప్రతిభను విపరీతంగా ప్రశంసించారు. "సాయి పల్లవి ఎంతో అద్భుతమైన డ్యాన్సర్. ఆమెతో కలిసి ఒక పాటలోనైనా, కనీసం ఒక్క బిట్‌లోనైనా డ్యాన్స్ చేయాలని నాకు ఎప్పటినుంచో ఆశగా ఉంది" అని ఓపెన్‌గా చెప్పారు. ది



బెస్ట్ ఫిమేల్ డ్యాన్సర్ గా ఒక హీరోయిన్‌కు ఇలాంటి ప్రశంస దక్కడం నిజంగా సాయిపల్లవి టాలెంట్‌కే నిదర్శనం.